జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 99 | హైదరాబాద్, జూన్ 23 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# అమరులను నిత్యం స్మరించుకునేందుకే...

# అమర జ్యోతి



## ఉద్యమ ప్రస్థానం చిరస్థాయిగా ఉండాలి : సీఎం కేసీఆర్

## అమరవీరుల స్మారక చిహ్నాన్ని ప్రారంభించిన కేసీఆర్






హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్ర చాలా పెద్దది.. ఈ రాష్ట్ర ఉద్యమ ప్రస్థానం చిరస్థాయిగా ఉండాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఈ అమర జ్యోతి.. మన గుండెల్లో నిలిచే విధంగా నిర్మించుకున్నాం. అమరుల పేరు ఎప్పుడూ మన మదిలో ఉండేలా చేశాం. మొత్తం అమరవీరుల ఫోటోలను ప్రదర్శిస్తాం అని కేసీఆర్ తెలిపారు. ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. జై తెలంగాణ.. తెలంగాణ అమరవీరు లకు జోహార్లు అంటూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ రోజు రెండు పార్శ్వాలు కలగలిసి ఉన్నాయి. నిన్నటి దాకా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు సంతోషంగా జరుపుకున్నాం. ముగింపు సందర్భంలో చాలా ఘనంగా తెలంగాణ అమరులకు నివాళులర్పించాలని నిర్ణయించాం. దాంతోనే అమర జ్యోతి ప్రారంభం చివరి దశలో పెట్టుకున్నాం. మీరందరూ విచ్చేసి చేతుల్లో దీపాలు చేతబూని అమరలకు అర్థవంతమైన రీతిలో అంజలి ఘటించినందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని కేసీఆర్ తెలిపారు.

**సంతోషం ఒక పాలైతే.. విషాదం రెండు పాళ్లు..**

ఈ సందర్భంలో సంతోషం ఒక పాలు అయితే.. విషాదం రెండు పాళ్లుగా ఉందన్నారు సీఎం. కానీ ఈ రాష్ట్ర ఉద్యమ చరిత్ర చాలా పెద్దది. రాష్ట్రాన్ని విలీనం చేసే సమయంలోనే అనేక కుట్రకోణాలు దాగి ఉండి, అమాయకులైనటువంటి అనాటి రాజకీయ నాయకులు, ప్రజలు ఏదో మంచి జరుగుతుందనే ఆశతో మరికొందరు బలైపోవడం జరిగింది. ఆ తర్వాత ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలకే ఇబ్బందులు మొదలయ్యాయి.

(మిగతా 2లో..)

## తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు..



హైదరాబాద్: తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. రాగల మూడురోజుల్లో ప్రాంతాలకు విస్తరించే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే ఐదు రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. శుక్రవారం నుంచి శనివారం వరకు భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో, శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యర్రాల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 25 నుంచి 26వ తేదీ వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. 26 నుంచి 27వ తేదీ ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని హెచ్చరించింది.

## బీజేపీపై అందరం కలిసి ఒక కుటుంబంలా పోరాడుతాం: మమతాబెనర్జి



కోల్‌కతా: కేంద్రంలో నియంతృత్వ పాలనతో దేశ ప్రజలు విసిగిపోయారని, వచ్చే సాధారణ ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిసి ఒక కుటుంబంలా బీజేపీపై పోరాడి ఓడిస్తామని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతాబెనర్జి అన్నారు. ఇవాళ పట్నాలో ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ ఇంటికి వెళ్లిన మమతా బెనర్జి.. లాలూని, ఆయన సతీమణి, బీహార్ మాజీ సీఎం రబ్రీదేవిని.. లాలూ తనయుడు, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్‌ను కలిసి మాట్లాడారు.

(మిగతా 2లో..)

## ఢిల్లీ ఆర్డినెన్స్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించకపోతే.. విపక్షాల సమావేశాన్ని బహిష్కరించనున్న ఆప్



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీపై పెత్తనం కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన ఢిల్లీ ఆర్డినెన్స్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) డిమాండ్ చేసింది. లేనిపక్షంలో బీహార్ సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలో శుక్రవారం పాట్నాలో జరుగనున్న విపక్షాల మెగా సమావేశాన్ని బహిష్కరిస్తామని పరోక్షంగా హెచ్చరించింది. అయితే మెగా విపక్షాల సమావేశంలో ఢిల్లీ ఆర్డినెన్స్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి చర్చించాలని ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కోరారు. పార్లమెంట్‌లో ఈ బిల్లు ఆమోదం పొందింతే బీజేపీయేతర రాష్ట్రాల అధికారాలను కూడా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చట్టాల ద్వారా హరిస్తుందని హెచ్చరించారు. అందుకే ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలు స్పష్టత కలిగి ఉండాలంటూ ప్రతిపక్ష పార్టీల అధినేతలకు ఆయన లేఖ రాశారు.కాగా, కాంగ్రెస్, ఆప్ మధ్య వార్ నడుస్తున్నది.

## వరదల్లో చిక్కుకున్న వేలాది మంది ప్రజలు



అస్సాం : అస్సాంలో కురిసిన కుండపోత వర్షాలకు వందలాది గ్రామాలు నీటమునిగాయి. వేలాది మంది ప్రజలు వరదనీటిలో చిక్కుకుని ఎన్నో కష్టాలు పడుతున్నారు. అస్సాంలోని నల్బరీ జిల్లా అత్యధికంగా వరద ప్రభావానికి గురైంది. ఆ జిల్లాలోని ఆరు రెవెన్యూ సర్కిళ్ల పరిధిలోని సుమారు 45 వేల మంది ప్రజలు, 108 గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. ఇక మొయిరారంగ, బటాఘిలా గ్రామాల్లోని 200 కుటుంబాలు వరదల్లో చిక్కుకున్నాయి. వరద ప్రభావితమైన ఈ రెండు వందల కుటుంబ సభ్యులు ప్రస్తుతం రోడ్లపై టెంట్లు వేసుకుని ఆశ్రయం పొందుతున్నారు. కేవలం అస్సాం మాత్రమే కాదు.. పొరుగు దేశమైన భూటాన్‌లో గత కొన్నిరోజులుగా కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో అక్కడ పగ్లాడియా నది నీటి మట్టం ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది. ఈ నదీ ప్రవాహం పెరగడంతో గడచిన 24 గంటల్లో మరికొన్ని కొత్త ప్రాంతాలను కూడా వరద నీరు ముంచెత్తింది. ఇక నల్బరీ జిల్లాలోని ఘెగ్రాపర్, తిహు, బార్‌భాగ్, ధామ్‌ధామా ప్రాంతాల్లోని దాదాపు 90 గ్రామాలు వరద నీటమునిగాయి. దీంతో చాలామంది గ్రామస్తులు ఇంటిని వదిలి.. ఎత్తైన ప్రదేశాలు, రోడ్లపైన టెంట్లు వేసుకుని ఆశ్రయం పొందారు.కాగా, ఈ వరదల్లో చిక్కుకుని ఎన్నో అవస్థలు పడుతున్న మొయిరరంగ గ్రామానికి చెందిన మనోజ్ రాజ్‌బొంగ్షి మీడియాతో మాట్లాడుతూ.. 'వరద నీరు ఇంట్లోకి రావడంతో.. మేమంతా కట్టపైన ఉంటున్నాము. వరద నీటితో మా ఇంట్లోని అనేక వస్తువులు దెబ్బతిన్నాయి. ఇప్పటకీ మా ఇంట్లో మోకాళ్లలోతు నీరు ఉంది. నీటిమట్టం పెరగడంతో ఇప్పుడు చాలా సమస్యల్ని ఎదుర్కొంటున్నాము' అని ఆయన అన్నారు. ఇక అదే గ్రామానికి చెందిన జ్యోతిష్ రాజ్‌బంగ్షి మాట్లాడుతూ.. 'ఈ వరదల కారణంగా మా ఇంటి వస్తువులన్నీ పాడైపోయాయి. ఇప్పుడు నేను నా భార్యతో కలిసి కట్టపై నివసిస్తున్నాను. మేము ఇంటి నుంచి ఎలాంటి వస్తువులను తెచ్చులేకపోయాము. దీంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నాము' అని ఆయన అన్నారు. (మిగతా 2లో..)

జై భీమ్

మీరెంతో మీకంత - మేమెంతో మాకంత

రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు

అందువల్ల

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే... అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న 1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు

మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?

శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే | జై భీమ్ | జై బహుజన్ | జై భారత్

# అమరులను నిత్యం స్మరించుకునేందుకే...

# అమర జ్యోతి

(మొదటి పేజీ తరువాయి)

మొట్టమొదట ఖమ్మం జిల్లా ఇల్లందులో ఓ ఉద్యమ పొలికేక రావడం, అక్కడ్నుంచి 1965, 1966 నుంచి మొదలుకొని 1967 నాటికి యూనివర్సిటీలకు చేరుకోవడం జరిగింది. చాలా ధైర్యంగా 58 ఏండ్ల సమైక్య రాష్ట్రంలో కూడా తమ అస్తిత్వాన్ని కోల్పోకుండా టీఎన్‌జీవోతో కొనసాగిన టీఎన్‌జీవోలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ కూడా ఈ ఉద్యమంలో ఆసాంతం ఉన్నారు. ఎన్నో రకాల కేసులు, వేధింపులు, భయంకరమైన పీడీ యాక్టులు, ఉద్యోగుల బర్తరఫ్‌లు, అనుభవించిన బాధలే ఇవాళ తెలంగాణ. ఆనాటి టీఎన్జీవో నేత ఆమోస్‌ను పీసా యాక్ట్ కింద పెట్టి ఉద్యోగాల్లో తీసేశారు అని కేసీఆర్ గుర్తు చేశారు.

**విద్యార్థుల ఉద్యమం అద్భుతం..**

ఆనాటి నుంచి నేటి వరకు కూడా మన విద్యార్థి శ్రేణులు చాలా అద్భుతంగా ముందుకు వచ్చి పోరాటం చేశారని కేసీఆర్ ప్రశంసించారు. ఉద్యమం ప్రారంభించిన మొదట్లో వీ ప్రకాశ్, మధుసూదనాచారి లాంటి పిడికెడు మందితో మేధోమదనం చేశాం. ఈ సారి రాష్ట్రం సాధించి తీరాలనే ఉద్దేశంతో అనేక మంది వ్యక్తులను కలిశాం. ఒక వ్యూహం రచించుకుని బయల్దేరాం. ఆ బయల్దేరే సందర్భంలో ప్రొఫెసర్ జయశంకర్‌ను కలిశాం. ఆయన ఆజన్మ తెలంగాణవాది. కానీ ఆయన రెండు సిద్ధాంతాలు బలంగా ఉండేవి. ఒకటి తెలంగాణ రాష్ట్ర సాధన. రెండోది శనివారం పూర్తిగా నిరాహారంగా ఉపవాసం ఉండేవారు. ఏ ఒక్క సందర్భంలో కూడా వెనుకడగు వేయలేదు. 1969 ఉద్యమం తర్వాత ఏం జరిగిందని జయశంకర్‌ను అడిగాం. కేసీఆర్ లాంటి వ్యక్తి రాకపోతడా అని చెప్పి మీటింగ్‌లకు వెళ్లి మాట్లాడేవాళ్లం అని చెప్పేవారు. తెలంగాణ ఉద్యమ సోయి బలతికుండాలని ప్రయత్నాలు చేశామని చెప్పారు. లెఫ్ట్ పార్టీలు కూడా ఉద్యమానికి జీవం పోశాయి. ఉద్యమాన్ని సజీవంగా ఉంచేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని కేసీఆర్ తెలిపారు. మలిదశ ఉద్యమంలో అనేక రకాల చర్చలు, వాదోపవాదాలు, హింస, పోలీసు కాల్పులు, ఉద్యమం నీరుగారిపోవడం వంటివి చూశాం అని కేసీఆర్ గుర్తు చేశారు.

**అమరవీరుల స్మారక చిహ్నాన్ని ప్రారంభించిన కేసీఆర్**

తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా.. అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకొనేలా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. మొదటగా పోలీసులు అమరవీరులకు గన్ సెల్యూట్ నిర్వహించారు. ఆ తర్వాత అమరవీరులకు సీఎం కేసీఆర్, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. ఆ తర్వాత తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, అమర జ్యోతిని సీఎం ప్రారంభించారు. అనంతరం అమరవీరులపై ప్రదర్శించిన ప్రదర్శనను సీఎం కేసీఆర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు. అమరుల స్మారక కేంద్రంలో విశాలమైన సభా మందిరం, ఉద్యమ ప్రస్థాన చిత్ర ప్రదర్శన కోసం థియేటర్, ఉద్యమ ప్రస్థానాన్ని వివరించే ఫోటో గ్యాలరీ, ఉద్యమ చరిత్రకు సంబంధించిన గ్రంథాలయం, పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వివిధా కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మూడున్నర ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 150 అడుగుల ఎత్తులో అమరుల స్మారకం ఏర్పాటు చేశారు. రూ. 178 కోట్ల వ్యయంతో పూర్తిగా స్టెయిన్ లెస్ స్టీల్‌తో ప్రమిద, దీపం ఆకృతిలో స్మారకాన్ని నిర్మించారు. ప్రజ్వలన దీపం నమూనాను కళాకారుడు రమణారెడ్డి రూపొందించారు. మొదటి 2 బేస్‌మెంట్లలో 2.14 లక్షల చదరపు అడుగుల్లో పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రదర్శనల కోసం స్థలం కేటాయించారు. మొదటి అంతస్తులో అమరుల ఫోటో గ్యాలరీ, మినీ థియేటర్, రెండో అంతస్తులో 500 మంది కూర్చునేలా కన్వెన్షన్ సెంటర్, మూడో అంతస్తులో చుట్టూ అద్దాలతో అద్దాల పైకప్పు నిర్మించారు.



## రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయింది

**అధిష్టానానికి 9 మంది బీజేపీ ఎమ్మెల్యేల మెమోరాండం**



న్యూఢిల్లీ : బీరేన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని పేర్కొంటూ మణిపూర్‌కు చెందిన 9 మంది బీజేపి ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఈ విషయంలో ఇప్పటికే వారు ప్రధానికి ఐదు అంశాలపై మెమోరాండం సమర్పించారు. ప్రభుత్వంపై, పరిపాలనపై విశ్వాసం, నమ్మకం లేదని ఎమ్మెల్యేలు అందులో పేర్కొన్నారు. ఈ మెమోరాండంపై తొమ్మిది మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. వీరంతా మెయిటీ కమ్యూనిటీకి చెందినవారే కావటం గమనార్హం. కుకీ ఎమ్మెల్యేలు, మెయిటీ ఎమ్మెల్యేల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని వీరు అభ్యర్థించారు. మణిపూర్‌లోని అన్ని ప్రాంతాలలో ఏకరీతిలో కేంద్ర బలగాలను మోహరించాలని కోరారు. అయితే, ప్రభుత్వ వైఫల్యమంటూ బీరేన్ సింగ్‌పై సొంత పార్టీ ఎమ్మెల్యేలే ఇలా ప్రధానికి మెమోరాండం అందించటం రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఇది మణిపూర్ బిజెపిలో అసమ్మతి సెగ మరొక ఎపిసోడ్‌గా రాజకీయ విశ్లేషకులు పరిగణిస్తున్నారు. బీరెన్‌సింగ్‌కు విధేయులుగా ఉన్న మెయిటీ వర్గానికి చెందిన 28 మంది బీజేపీ ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్‌ను, నిర్మలా సీతారామన్‌లను కలిసిన .. ఈ తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ప్రధానికి ఈ మెమోరాండంను సమర్పించారు.

## బీజేపీపై అందరం కలిసి ఒక కుటుంబంలా పోరాడుతాం: మమతాబెనర్జి

(మొదటి పేజీ తరువాయి)

లాలూ కాళ్లకు నమస్కరించి సోఫాలో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా మమతాబెనర్జితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జి కూడా ఉన్నారు. రేపు విపక్ష పార్టీలన్నీ సమావేశం కానున్న నేపథ్యంలో ఇవాళ జరిగిన వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. లాలూ కుటుంబంతో మీటింగ్ అనంతరం మాట్లాడిన మమతాబెనర్జి.. బీజేపీని ఓడించి తీరుతామన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ అంటే తనకు చాలా గౌరవమని చెప్పారు. లాలూజీని, ఆయన సతీమణిని, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌ను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని మమత పేర్కొన్నారు. లాలూజీ చాలా సీనియర్ నాయకుడని, గత కొన్నేళ్లుగా ఆయన జైలు, ఆస్పత్రిలోనే ఎక్కువ రోజులు గడిపారని విచారం వ్యక్తంచేశారు. లాలూజీ ఇప్పటికీ ఫిట్‌గానే ఉన్నారని, బీజేపీతో పోరాడే సత్తా ఆయనలో ఉన్నదని మమత చెప్పారు.

## వరదల్లో చిక్కుకున్న వేలాది మంది ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

ఇక ఈ జిల్లాలో దాదాపు 310 హెక్టార్ల పంట పొలాలు వరద నీటిలో మునిగాయి. గడచిన 24 గంటల్లో ఈ వరదనీటికి రెండు కరకట్టలు, 15 రోడ్లు, రెండు బ్రిడ్జిలు, కల్వర్టలు దెబ్బతిన్నాయి. అస్సాంతోపాటు, పొరుగు రాష్ట్రాలు, దేశమైన భూటాన్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక నదులు ప్రమాదస్థాయి నీటిమట్టాలు పెరిగి చాలా ప్రాంతాలు వరద నీటిలో మునిగిపోయాయి అని అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) నివేదిక పేర్కొంది. ఎస్‌డిఎంఎ నివేదిక ప్రకారం నల్బరీ జిల్లాలోనే అత్యధికంగా 44,707 మంది వరద ప్రభావానికి గురయ్యారు. అలాగే బక్షా జిల్లాలో 26,571 మంది, లఖింపూర్ 25,096 మంది, తముల్‌పుర్ జిల్లాలో 15,610 మంది, బార్పేట జిల్లాలో 3,840 మంది ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. వరదల్లో చిక్కుకున్నవారిని రక్షించేందుకు ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.

## దారిదోపిడి కేసులో ముద్దాయిలు అరెస్ట్: నరసరావుపేట డిఎస్పి కె.వి. మహేష్

పల్నాడు జిల్లా,నరసరావుపేట.. జూన్ 22 ( ప్రజా పాలన ప్రతినిధి) ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని నరసరావుపేట డిఎస్పి కె.వి. మహేష్ అన్నారు. గురువారం నరసరావుపేటలోని డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉప్పలపాడు వద్ద హైవేపై దారి కాచి దాడి చేస్తూ బైకులు చోరీ చేస్తున్న కేసుని చెందించిన పోలీసులు.. గురువారం అరెస్ట్ చేసిన రూరల్ పోలీసులు. ఈ సందర్భంగా నరసరావుపేట డిఎస్పి మహేష్ మాట్లాడుతూ నరసరావుపేటకి చెందిన పవన్ ,మహేష్, వెంకటేశ్వర్లు ముగ్గురు దొంగలు,వారికి సహకరించిన శ్రీనివాసరావు అరెస్ట్ చేసి వారి నుండి రెండు బైకులు 26500 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ముద్దాయిలు వినుకొండ రోడ్ లోని ఎ ఎం రెడ్డి కాలేజీ సమీపంలో రాత్రి సమయాల్లో ప్రయాణించే వారిని అడ్డగించి వారిని కొట్టి డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. గతంలో బత్తుల మహేష్ రొంపిచర్ల మండల పీ ఎస్ లో 307 ముద్దాయని తెలిపారు ఈనెల 19వ తారీఖున ఉప్పలపాడు కు చెందిన నూ సం వెంకటేశ్వర్ రెడ్డిని ఆపి అతనిపై దాడి చేసి అతని వద్ద నుంచి 26,500 మోటార్ సైకిల్ ను తీసుకొని పరారయ్యారని తెలిపారు.

## హైదరాబాద్‌లో అసలేం జరుగుతోంది..

**15 గంటల్లోనే ఐదు ప్రాంతాల్లో హత్యలు**




హైదరాబాద్, జూన్ 22, :శాంతిభద్రతల్లో దేశంలో అంత్యంత సేఫ్ అండ్ సెక్యూర్ సిటీగా హైదరాబాద్ పేరు తెచ్చుకుంది.. కానీ ఇప్పుడు ఆ పేరుకే ప్రశ్న తగిలేలా పరిస్థితి ఏర్పడింది.. జంట నగరాల్లో 15 గంటల్లోనే ఐదు ప్రాంతాల్లో హత్యలు జరిగాయి. గంటల వ్యవధిలో జరిగిన హత్యలు భాగ్యనగరవాసులను భయాందోళనకు గురిచేస్తున్నాయి..ఇంతకీ ఈ హత్యలకు కారణం ఎంటి ?? లక్షలాది సీసీ కెమెరాలు ఉన్నాయన్న భయం ఏ మాత్రం నిందితులకు పట్టనట్టు ఉంది..హైదరాబాద్‌లో అసలేం జరుగుతోంది.. ఒక వైపు శాంతి భద్రతల పరిరక్షణ లో దేశంలోనే నెంబర్ 1 గా. తెలంగాణ పోలీస్..కానీ ఇలా గంటల వ్యవధిలోనే ఇన్ని దారుణ హత్యలు ఆందోళనకరంగా మారాయి.అర్ధరాత్రి టప్పాచబుత్రలో ఇద్దరు ట్రాన్స్?జెండర్ల హత్యను గుర్తుతెలియని వ్యక్తులు దారణంగా హత్య చేశారు. మైలార్?దేవ్?పల్లి పీఎస్ లిమిట్స్?లో రెండు హత్యలు జరిగాయి. ఫుట్?పాత్?పై నిద్రిస్తున్న ఇద్దరిని బండరాళ్లతో కొట్టి దుండగులు చంపారు. చాదర్‌ఘాట్ పీఎస్ లిమిట్స్ పరిధిలో మరొకరిని హత్య చేశారు. అజంపురాలో గుర్తుతెలియని వ్యక్తిని హతమార్చారు దుండగులు. రాత్రే కాదు పట్టపగలు సైతం హత్యలు చేస్తున్నారు. వరుస హత్యలు పోలీసులకు సవాల్?గా మారుతున్నాయి. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఇక మరో వైపు నార్సింగిలో తనను ప్రేమించలేదని యువతిపై ఓ ఉన్మాది కత్తితో దాడి చేశాడు. బాధితురాలు ప్రస్తుతం ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతోంది. బాధితురాలు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తుండగా.. నిందితుడు డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరూ గుంటూరు జిల్లాలో ఒకే ప్రాంతానికి చెందినవారని తెలుస్తోంది. ఇక చాదర్ ఘాట్‌లో ఓ యువకుడిని నడిరోడ్డుపై దారుణంగా హత్య చేయడం కలకలం సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ వెలుగులోకి వచ్చింది. యువకుడిని వెంబడించిన ఓ వ్యక్తి.. అతడిని కత్తితో వెనుక నుంచి పొడిచి పారిపోయాడు. బాధితుడు అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అజంపురాలో ఈ ఘటన చోటు చేసుకుంది. యువకుడి బైక్‌పై తన భార్యను చూసి కోపోద్రిక్తుడైన నిందితుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది.అజంపురా కట్టెలగూడ ప్రాంతానికి చెందిన యూసుఫ్ అక్బర్ (30) అనే వ్యక్తి సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన ఓ వివాహితతో బైక్‌పై వెళుతున్నాడు. అది గమనించిన భర్త ఓ బంధువు సాయంతో బైక్‌పై వారిని వెంబడించాడు. యూసఫ్‌ను వెంబడించి పొడిచి చంపేశాడు. ఆ యువకుడు తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని నిందితుడు ఆరోపిస్తున్నాడు. హత్య అనంతరం అతడు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ఘటనా స్థలాన్ని సౌత్ ఈస్ట్ అదనపు డీసీపీ మనోహర్ సందర్శించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించింది.టప్పాచబుత్రలో ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు హత్యకు గురయ్యారు. ఓ యువకుడిని ట్రాన్స్‌జెండర్‌గా మార్చేందుకు ప్లాన్ చేయగా.. అందుకు ఆ యువకుడు అంగీకరించలేదని తెలుస్తోంది. కొన్ని రోజుల కిందట చాంద్రాయణగుట్టలో ఆ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. తాజాగా అతడిని ట్రాన్స్‌జెండర్‌గా మార్చేందుకు ప్రయత్నించిన ట్రాన్స్‌జెండర్లు దారుణంగా హత్యకు గురయ్యారు. బాధితుడి సోదరులే ఈ హత్యలు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.మరోవైపు మైలార్ దేవుపల్లి పరిధిలో దారుణం చోటుచేసుకుంది. దుర్గానగర్ చౌరస్తా సమీపంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యలు జరగడానికి కొన్ని గంటల ముందు అదే ప్రాంతంలో మరొకరు హత్యకు గురయ్యారు. మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంటల వ్యవధిలోనే ముగ్గురిని అతికిరాతంగా చంపివేశారు. చనిపోయిన ముగ్గురు కూడా గుర్తుతెలియని వ్యక్తులని పోలీసులు అంటున్నారు. ఈ ముగ్గురిని కూడా ఒకే తరహాలో ఒకే తీరులో చంపారని పోలీసులు చెప్పారు. అయితే ముగ్గురిని చంపడానికి గల కారణాలపైన పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికైతే అక్కడ సమీపంలో ఉన్న సీసీ కెమెరాలు ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.ఇదిలా ఉంటే.. హత్యలకు పాల్పడిన నిందితుల కోసం పోలీసుల గాలింపు కొనసాగుతూనే ఉంది. సీసీ కెమెరాలు ఆధారంగా నిందితుల ఆనవాలు గుర్తిస్తున్నారు పోలీసులు . గంటల వ్యవధిలో ఇన్ని హత్యలు చోటు చేసుకోవడం పోలీసులకు సవాలు గా మారింది..ఇటీవల ఒకే రోజు ఇన్ని హత్యలు చోటు చేసుకున్న ఘటనలు జరగలేదు? దీంతో ఎలాగైనా సరే త్వరితగతిన ఈ కేస్ లను చేధించాలని పోలీసులు శ్రమిస్తున్నారు.

## తెలంగాణలో కర్ణాటక వ్యూహం పార్టీకి కలిసొచ్చేనా ?

హైదరాబాద్, జూన్ 22, :ఈ ఏడాది చివర్లో తెలంగాణలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరగనున్నాయి. అంతకంటే ముందే ఎన్నికలు వస్తాయని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు స్పీడ్ పెంచాయి. దూకుడుగా వ్యవహరిస్తూ.. ఇతర పార్టీలకు చెందిన నేతలకు గాలం వేస్తున్నాయి. గెలుపు గుర్రాలు, ఎన్నికల్లో ప్రభావం చూపే సత్తా ఉన్న నేతలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందుంది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ కూచకళ్ల దామోదర్ రెడ్డి మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు, నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నారు.. కేసీఆర్ పాలనను అంతమె?ందించేందుకు తమతో కలిసి రావాలని వారిని కోరారు. అందుకు ఇద్దరు నేతలు సానుకూలంగా స్పందించారు. జులై 2న వారివురు నేతలు పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే కర్ణాటక కాంగ్రెస్ స్ట్రాటజీని తెలంగాణలోనూ అప్లై చేసి సక్సెస్ కావాలని టీ కాంగ్రెస్ భావిస్తోంది. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బంఫర్ విక్టరీ సొంతం చేసుకుంది. కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివ కుమార్, సీనియర్ నేత సిద్ధరామయ్య ఇద్దరూ కలిసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడ్డారు. ఎన్నికలకు ముందు సీఎం కుర్చీ కోసం డీకే, సిద్ధూ మధ్య పోటీ ఉన్నా.. అవేవీ బయటపకుండా నేతలు కలిసి పని చేశారు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా అందర్నీ కలుపుకుపోయారు. తమ పార్టీలో గ్రూపులు ఉండవని తామంతా ఒకటేనని మెసేజ్‌ను పార్టీ కార్యకర్తల్లోకి, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. ఆ స్ట్రాటజీతోనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది.అదే ఫార్ములాను తెలంగాణలోనూ అప్లై చేయాలని టీ కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. సాధారణంగానే తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగదాలు ఎక్కువ. నిత్యం నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటారు. ఇది పార్టీకి నష్టమని భావించిన అదిష్ఠానం అందర్నీ కలుపుకుపోయేలా టీపీసీసీకి కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. అందులో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇవాళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఉప్పు, నిప్పులా ఉండే టీపీసీసీ రేవంత్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కలిసిపోయారు. స్వయంగా కోమటిరెడ్డి ఇంటికి వెళ్లిన రేవంత్.. చేరికల విషయమై ఆయనతో చర్చించారు. అట్నుంచి ఇద్దరు నేతలు కలిసి జూపల్లి, పొంగులేటి నివాసాలకు చేరుకున్నారు. రేవంత్ నల్గొండ జిల్లాలో చేరికలపై కోమటిరెడ్డి, జానా రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి సలహాలు తీసుకుంటామన్నారు. వారికి తెలియకుండా ఏ ఒక్కరిని పార్టీలోకి తీసుకోమని చెప్పారు. అలాగే ఖమ్మం జిల్లాలో సీనియర్ నేతలు భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి వంటి నేతలుతో సంప్రదింపులు జరిపాకే చేరికలపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. సీనియర్ల సలహాలు, సూచనలతో కాంగ్రెస్ పార్టీని పటిష్ఠం చేస్తామని రేవంత్ అన్నారు. కోమటిరెడ్డి తనకు ఆత్మీయ సహోదరుడని.., రాహుల్ గాంధీని ప్రధాని చేసేంత వరకు తాము కలిసి కట్టుగా పని చేస్తామని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 15 స్థానాలు గెలిచి కాంగ్రెస్ పార్టీకి బహుమానంగా ఇస్తామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారుతెలంగాణ కాంగ్రెస్‌లో ఇవాళ చోటు చేసుకున్న ఈ పరిణామాల పట్ల టీ కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ వచ్చింది. ఇలా సీనియర్లు, జూనియర్లను కలుపుకొనిపోతే కాంగ్రెస్ పార్టీకి తిరుగుండదని రాజకీయ విశ్లేషకులు కూడా చెబుతున్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీ మాదిరిగా విభేదాలు, ఆధిపత్యధోరణిని పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేస్తే తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. మరి ఈ సఖ్యతా రాగం చివరి వరకు ఉంటుందా.. లేక షరా మమూలే కదా అని అనేలా నేతలు వ్యవహరిస్తారా అనేది వేచి చూడాలి.

## సంగారెడ్డి తారా కళాశాలలో ఘనంగా అమర వీరుల దినోత్సవం




హైదరాబాద్ 22 జూన్ ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజున అమర్ వీరులకు నివాళులు మరియు తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకున్నారు. అమరవీరుల సంస్మరణ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదుపరి అమరవీరుల గురించి వారు చేసిన త్యాగాలు ఆత్మ బలిదానాల గురించి పలువురు వ్యాఖ్యానించారు. స్వయం ప్రతిపత్తి గల ఈ కళాశాల లో 2011వ సంవత్సరం ఫిబ్రవరి 19న ఈ కళాశాల పూర్వ విద్యార్థి యాదగిరి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మాహుతి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఆత్మహత్య రాష్ట్రం మొత్తం సంచలనం సృష్టించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరుడైన ఆ విద్యార్థిని స్మరించుకొని వారి చిత్ర పటానికి పూల మాల వేసి అందరు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరుల దినోత్సవం






ఇబ్రహింపట్నం జూన్ తేది 22 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు అమరవీరులకు నివాళులర్పించే కార్యక్రమం సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పరిగూడ గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూప చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలతో 9 సంవత్సరాల్లో భారతదేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థాయికి ఎదిగిందని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు సెక్రెటరీ కార్యదర్శి, కారోబార్, మహిళా సంఘాలు, యువజన సంఘాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమరవీరులకు జోహార్లు అర్పించిన విశ్వనాధ్పూర్ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉస్సవాలో భాగంగా అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ విశ్వనాథ్ పూర్ గ్రామంలో రెండు నిమిషాలు మౌనం పాటించి 1969 మొదలు 2014 వరకు తెలంగాణ ఉద్యమం లో పాల్గొని ప్రాణత్యాగం చేసి అమరులైన ఉద్యమకారులను కొనియాడి వారికి నివాళ్లు అర్పిస్తూ మన ముఖ్యమంత్రి KCR సారథ్యంలో తక్కువ సమయంలో ఆన్ని రంగాలలో తెలంగానలో అభివృద్ధి వేగంగా జరిగింది అదేవిధంగా తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్డ్ మోడల్ గా నిలిచిందని ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆర్ మద్దతు తెలిపినట్లైతే తెలంగాణ రాష్ట్రాన్ని దల్లాస్ నగరంగా తీర్చిదిద్దాడని పార్టీ మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి అన్నారు.. వెంబడి అందరము నడచి మన మండలము కానీ మన గ్రామాన్ని ఆన్ని రంగాలలో అభివృద్ధి చేసుకొవాలిని అన్నారు,... ఈ కార్యక్రమంలో ఎలుగ0టి శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జర్పుల రమేష్, వార్డు సభ్యుల జి. రాజనర్సింహ రెడ్డి రామ్ రెడ్డి పి గోపాల్ సి ప్రకాష్ ఎస్తా రయ్య యాదయ్య, నర్సింలు బాలంజన్మహేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దగా దశాబ్ది రావణ వద కార్యక్రమం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ లో దగా దశాబ్ది రావణ వద కార్యక్రమంలో భాగంగా తాండూర్ అంబేద్కర్ చౌక్ దగ్గర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఫౌండేషన్ నాయకులు యాదగిరి సీనియర్ నాయకులు ఉత్తం చంద్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, నాయకులు బసవరాజ్ ఇతరులు దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో పాల్గొన్నారు. కెసిఆర్ నిరంకుశ పాలన నశించాలని ప్రజలకు సంక్షేమ ఫలాలు దక్కాలని ఈ కార్యక్రమంలో నినాదాలు చేశారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### కార్పొరేటర్ శ్రీవిద్య చక్రపాణి గౌడ్



మేడిపల్లి, జూన్ 22 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కంటి వెలుగును డివిజన్లోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్య చక్రపాణి గౌడ్ సూచించారు. ఈ మేరకు డివిజన్లోని హేమనగర్ కమ్యూనిటీ హాల్లో కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కార్పొరేటర్ కండ్ల అద్దాలను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ కూడా ఉచితంగా నిర్వహిస్తారు అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి మల్లారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంగ,మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్, గడసు జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సిరిముళ్ళ శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీశైలం,రఘు పద్మనాభన్ , వెంకటస్వామి, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ రోహిత్ రెడ్డి టికెట్ను అమ్ముకున్నారు: రమేష్ మహారాజ్



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి కాంగ్రెస్ ఇచ్చిన టికెట్ బిక్షతో గెలిచిన పైలెట్ రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే ఆ టికెట్ ను కోట్లాది రూపాయలు పూర్తిగా అమ్ముకున్నాడని రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్ అన్నారు. తాండూర్ అంబేద్కర్ చౌక్ లో ఏర్పాటు చేసిన దగా దశబ్ది రావణ వద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . సంక్షేమ కార్యక్రమాలు చేయడంలో తెలంగాణ పార్టీ పూర్తిగా విఫలమై బిఆర్ఎస్ పార్టీని స్థాపించారని డిఆర్ఎస్ పార్టీ కూడా ఎన్నికల్లో అపజయం సాధించిందని తమకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్ణాటకలో విజయం కల్పించిన ప్రజలకు శుభాకాంక్షలు అక్కడి గాలి ఇక్కడ బీస్తోందని ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే కోట్లాది రూపాయల డబ్బు సంపాదించుకోవడం కోసమే టిఆర్ఎస్ పార్టీలో చేరి బి.ఆర్ ఎస్ పార్టీలోకి చేరాడని మోసపూరిత ఎమ్మెల్యేను నమ్మకూడదని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుల కొరత లేదని కాంగ్రెస్ పార్టీలోకి అగో వస్తామని ఎగబడుతున్నారని టిఆర్ఎస్ లో కొమ్ములాటలు కొనసాగుతున్నాయని ఉన్నారు. కెసిఆర్ ప్రభుత్వం మోసపూరితమైన వాగ్దానాలు చేస్తే కోట్లాది రూపాయలు అప్పులు చేస్తోందని అప్పుల తెలంగాణగా మారుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని మా వ్యక్తం చేశారు. ఇన్ని రోజుల కేసీఆర్ ప్రగతిభవన్లో మద్యం సేవించివిశ్రాంతి తీసుకుంటూ ఇప్పుడు ఎన్నికలు రావడంతో బయలుదేరి పల్లెలకు వస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .గ్రామాలలో మద్యపానం ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణపీసీసీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఇన్చార్జ్ యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయం అనే కాంగ్రెస్ మంచి రోజులు వస్తున్నాయని, కాంగ్రెస్ అనేక సీట్లలో గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఉత్తమ చంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో ప్రపంచ పరిపాలించిన కాంగ్రెస్ పార్టీకే ఉందని సాధించడం ఖాయమని ఆయన అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా ఎన్నికల్లో గెలవడం ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎవర్ని తీసుకోవాలి ఎవరిని తీసుకోవద్దు అని నిర్ణయం ఆది స్థానం తీసుకుంటుందని ఎవరికి టికెట్ ఇచ్చినా తాము గెలుపు కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మాజీ కౌన్సిలర్ బసవరాజ్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ అలిమ్, తాండూరు మండల కాంగ్రెస్ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

## మాటూరు గ్రామం లో దళితులకు భూపట్టాల పంపిణీ: ప్రభుత్వ విప్ సునీతా మహేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా 22 జూన్ ప్రజాపాలన: చాలా కాలంగా భూసమస్యకు పరిష్కారం దొరకక మోటకొండూర్ మండలం మాటూరు గ్రామ దళితులు బహుజనులు ఇబ్బందులకు గురి అయినారు. దళితులు బహుజనుల భూసమస్యకు పరిష్కారం చూడాలని అనేక రోజులు గా వారు వివిధ రకాలుగా పోరాటం చేసిన విషయం తెలిసిందే.మోటకొండూర్ మండలం మాటూరు గ్రామ దళితుల బహుజనుల భూసమస్యను పరిష్కారం చేయడానికి ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శుక్రవారం నాడు మాటూరు గ్రామానికి విచ్చేస్తున్నారని సమాచారం. మాటూరు గ్రామ దళితులకు భూమి పట్టాలను సునీతా మహేందర్ రెడ్డిచేతుల మీదుగా అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మోతుకుపల్లి నర్సింహులు కూడా విచ్చేస్తున్నారని సమాచారం. ఈ సందర్భంగా మాటూరు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు నాయకులు లబ్ది దారులు మండల స్థాయి అధికారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించిన ఆరుట్ల సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి




ఇబ్రహింపట్నం జూన్ తేది 22 ప్రజాపాలన ప్రతినిధి :దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు కార్యక్రమం అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఆరుట్ల గ్రామ పంచాయతీ లో అమరవీరుల స్తూపం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీటీసీ చీరాల రమేష్ , మరియు ఉపసర్పంచ్ జంగయ్య గౌడ్ , ఇబ్రహీంపట్నం ఏయంసి డైరెక్టర్ ఎండీ జానీపాషా గ్రామ కార్యదర్శి వెంకటేష్ ,వార్డు మెంబర్ వెంకటేష్ గ్రామ పెద్దలు చంద్రయ్య, వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పున్నం రాము, బైకని మహేందర్ యాదవ్, గ్రామస్తులు బర్మల వెంకటేష్ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 26న ఉప్పల్ స్కైవాక్ శిల్పారామం

### మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కేటీఆర్ తో ప్రారంభోత్సవం ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూన్22 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావుచే ఈనెల 26 సోమవారంనాడు ఉప్పల్ శిల్పారామం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ మరియు ఉప్పల్ స్కైవాక్ లను ప్రారంభించినట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో శిల్పారామం జనరల్ మేనేజర్ అంజయ్య , హెచ్ఎండిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు, డిఈ అరుణ, ఏఈ వెంకటేష్, జిహెచ్ఎంసి ఉప్పల్ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, వేముల సంతోష్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, పల్లె నర్సింగరావు, సత్యపాల్ రెడ్డి, కంకణాల శ్రీకాంత్ రెడ్డి, జెసిబి రాజు,నంది కంటి శివ, అశోక్, భరత్ రెడ్డి, సల్ల శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శిల్పారామం సిబ్బంది, హెచ్ఎండిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో అమరవీరుల దినోత్సవం..



తల్లాడ, జూన్ 22 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించి, అమరవీరుల త్యాగాన్ని కొనియాడారు. ఎంతోమంది అమరవీరుల ఆత్మ బలిదానంతో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని పల్లెలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో గ్రామంలో అభివృద్ధి వేగవంతంగా జరిగిందని తెలిపారు. అనంతరం సర్పంచ్ మమత, మల్లిఖార్జున రావు, సెక్రటరీ వేణులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణదశాబ్దిఉత్సవాలు



మధిర జూన్ 22 ప్రజా పలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దశభి ఉత్సవాల్లో భాగంగా నేడు అమరవీరుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి సెంటర్ లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించిన అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్కరణ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విద్యాలత,వార్డ్ కౌన్సిలర్ ఇక్బల్,వార్డ్ కౌన్సిలర్ అప్పారావువార్డ్ కౌన్సిలర్ మాధురివార్డ్ కౌన్సిలర్ మాధవి,వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు ,వార్డ్ కౌన్సిలర్ రజినివార్డ్ కౌన్సిలర్ సులోచనవార్డ్ కౌన్సిలర్ గాంధీ , మునిసిపల్ కమీషనర్ రమాదేవి, మునిసిపల్ ఆర్ఎ మేనేజర్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 23, జూన్ 2023

# రాబందుల రెక్కల చప్పుడు

ఆలోచనాపరులనూ సామాజిక పరిశోధకులనూ ఇప్పటికీ ఒక ప్రశ్న వేధిస్తూ ఉంటుంది: 'ఉత్తమ స్థాయి తత్వవేత్తలకూ మత సంస్కర్తలకూ శాస్త్రవేత్తలకూ కష్టించి పనిచేసే స్వభావం కలిగిన శ్రామికవర్గానికీ అత్యంత నాణ్యమైన ఉత్పత్తులను అందించే పరిశ్రమలకూ విద్యావంతులైన మధ్యతరగతికీ నిలయంగా ఉండిన జర్మనీలో హిట్లర్ వంటి పరమ మూర్ఖుడు, యుద్ధోన్మాది...అలాగే నేరచరిత్ర కలిగిన అతని పార్టీ నేతలు ఎలా అధికారంలోకి వచ్చారు?'. 1920-30ల నాటి ఐరోపా ఖండంలోని పరిస్థితుల్ని గమనిద్దాం. పారిశ్రామికంగా అత్యంత వేగవంతమైన అభివృద్ధిని చవిచూసిన ఇంగ్లాండు లోనో లేదా జర్మనీ లోనో సోషలిస్టు విప్లవం వస్తుందని మార్క్స్‌తో సహా సిద్ధాంతకారులంతా ఊహించారు. ఆ దేశాల్లో పటిష్టమైన కార్మికవర్గం అప్పటికే సంఘటితమై ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థను నడిపించే దురాశ, తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటుందని మార్క్స్ సూత్రీకరించి ఉన్నాడు. 1929 నాటి ఆర్థిక సంక్షోభం, అతని మాటను నిజమని మరోసారి నిరూపించింది. రాత్రికిరాత్రే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. వ్యాపారాలు మూతబడ్డాయి. కంపెనీలు బోర్డులు తిప్పేశాయి. లక్షలకొద్దీ ఉద్యోగులు, కార్మికులు వీధిన పడ్డారు. వారి కుటుంబాలు చితికిపోయాయి. ఇవన్నీ పెట్టుబడికి ఆలవాలమైన అమెరికా, ఐరోపాలలో జరిగినప్పటికీ, సంక్షోభపు దుష్ఫలితాలు ప్రపంచాన్ని కుదిపివేశాయి.
జర్మన్ ఆర్థిక వ్యవస్థ కూడా అతలాకుతలం అయిపోయింది. డబ్బుకి విలువ లేకుండా పోయింది. కరెన్సీ నోట్లు చిత్తుకాగితాలయ్యాయి. ఈ సంక్షోభానికి కారకులు యూదులే అని హిట్లర్ ప్రకటించాడు. ఆ అపవాదును గోబెల్స్ సహకారంతో పెద్ద ఎత్తున ప్రచారం చేశాడు. ఆర్థిక, సామాజిక సంక్షోభాలను ఫాసిస్టులు తమ రాజకీయ ఎదుగుదలకూ, ప్రత్యర్థులను తుదముట్టించడానికీ, ప్రజాస్వామిక వ్యవస్థలను నిర్మూలించి, నిరంకుశాధికారాన్ని చేజిక్కించుకోవడానికీ అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటారని చరిత్ర ఘోషిస్తూనే ఉంది. కానీ ఆనాటికది కొత్త. మొదటి ప్రపంచ యుద్ధంలో ఓడిపోయి, ఇతర ఐరోపా దేశాల అత్యాశకు బలికావడం మూలాన జర్మన్ ప్రజలలో పేరుకుపోయిన అసంతృప్తి, అవమానభారం కూడా నాజీలకు ఉపయోగపడింది. గోబెల్స్ ప్రింటు మాధ్యమాన్ని, రేడియోను హస్తగతం చేసుకొని పూర్తిస్థాయిలో తిమ్మినిబమ్మి చేశాడు. ప్రజల్ని గందరగోళానికి గురిచేశాడు. హిట్లర్ విజయాలకు, నాజీ పార్టీ సృష్టిస్తున్న 'నూతన జర్మనీ'కి విశేషమైన ప్రచారం కల్పించాడు. నాజీ పార్టీ అభిప్రాయాలతో బహిరంగంగా విభేదించే అవకాశం లేకుండా చేశాడు. స్వచ్ఛమైన జర్మన్ రక్తం, అన్ని జాతుల్లోకీ మిన్న అయిన ఆర్యులదేననీ, మిగతా జాతులు పూర్తిస్థాయి మానవులే కాదనీ నాజీలు నమ్ముతారు. నాజీ మూకలు యూదుల దుకాణాలపై, వ్యాపారాలపై దాడులు చేశాయి. యూనివర్సిటీలపై, గ్రంథాలయలపై దాడులు చేసి పెద్ద స్థాయిలో పుస్తకాలను తగలబెట్టారు. విద్యార్థి సంఘాలను నిషేధించారు. విద్యా వ్యవస్థను సమూలంగా 'సంస్కరించారు'. ఒకనాటి అర్ధరాత్రి కొంతమంది నాజీ గూండాలు పార్లమెంటు భవనానికి నిప్పంటిచారు. ఈ బృందానికి హిట్లర్ ప్రధాన అనుచరుడైన గోరింగ్ నాయకుడని అంటారు. పార్లమెంటును తగులబెట్టింది కమ్యూనిస్టులని ప్రకటించి ఆ పార్టీని నిషేధించారు. కమ్యూనిస్టు నాయకుల్ని దేశద్రోహులుగా చిత్రించి, జైళ్లకు పంపారు. ఉదారవాదులతోనూ, సోషలిస్టులతోనూ నిండిన జర్మన్ పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థ హిట్లర్‌నీ, అతని పార్టీ సభ్యుల్నీ చాలా కాలంపాటు జోకర్లుగా భావించి పట్టించుకోలేదు. నిజానికి హిట్లర్, కొద్దికాలం జైల్లో ఉన్నప్పుడు రాసిన 'మెయిన్ కాంఫ్' పుస్తకంలో తన లక్ష్యాలను, పథకాలను స్పష్టంగా వెల్లడించాడు. వాటినే ఆ తరువాత ఆచరణలో పెట్టాడు. ఆర్థిక సంక్షోభం ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని, యూదుల్నీ, బోల్షివిక్కుల్నీ జర్మన్ ప్రజలకు బద్ధశత్రువులుగా చిత్రించి, మేధావులను తూలనాడుతూ, ప్రత్యర్థులను హేళన చేస్తూ, వారి సమావేశాలను భగంచేస్తూ, వీధి రౌడీల ఎత్తుగడలను ఆచరిస్తూ, పార్లమెంటులో చర్చలు జరగకుండా అడ్డుకుంటూ, నాజీలు తమ నిరంకుశ అధికారానికి ఎదురులేకుండా చేసుకున్నారు. తమ ప్రత్యర్థుల్ని ఒక్కరొక్కరుగా నిర్మూలిస్తూ వచ్చారు. యూదులు ప్రత్యేక గుర్తింపు పత్రాలను కలిగి ఉండాలని, భుజాలకు పచ్చరంగు గుడ్డను చుట్టుకోవాలని ఉత్తర్వులు జారీ చెయ్యడంతో మొదలుపెట్టి, లక్షలాది యూదుల్నీ, రాజకీయ ప్రత్యర్థుల్నీ కాన్సంట్రేషన్ క్యాంపులకు తరలించి, గ్యాస్ చాంబర్లలో చంపించడం వరకూ నడిచిన నాజీల దుష్టచరిత్ర...మానవులలో ఇంత క్రూరత్వం ఉంటుందా అనిపించి జగుప్స కలిగిస్తుంది. తాను కారణ జన్ముడననీ, జర్మన్ ప్రజలను ఉద్ధరించడానికే తాను పుట్టాననీ హిట్లర్ దృఢంగా నమ్మాడు. ఒకవైపు పశ్చిమ రంగంలో ఫ్రాన్సు, ఇంగ్లాండులతో యుద్ధం జరుగుతూండగానే, మరోవైపు సోవియట్ యూనియన్‌పై ఆకస్మిక దాడి చేసి తూర్పు దిశగా కూడా యుద్ధరంగానికి తెర తీశాడు. 1941 జూన్ 22 నాటి దుర్దినాన 30 లక్షల మంది సైనికులతో జర్మన్ సైన్యం, సోవియట్ యూనియన్‌పై విరుచుకు పడింది. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఉభయ రంగాలలో యుద్ధానికి పూనుకోవడమే అతని సేనల పరాజయానికి ప్రధాన హేతువు. ఆరు నెలలపాటు సాగిన అత్యంత భీకరమైన స్టాలిన్‌గ్రాడ్ పోరాటంలో ఎర్ర సైన్యం ఘన విజయాన్ని సాధించింది. జర్మన్లపై ప్రతి దాడి మొదలైంది. సోవియట్ సైన్యం బెర్లిన్ నగరాన్ని చుట్టుముట్టినప్పుడు బంకర్‌లో తలదాచుకున్న హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నాడు. యుద్ధానంతరం జర్మనీ రెండు ముక్కలైంది. నాజీలు అధికారాన్ని హస్తగతం చేసుకున్న క్రమం ప్రజాస్వామ్యవాదులు వహించాల్సిన జాగరూకతకై హెచ్చరికగా చరిత్రలో మిగిలిపోయింది. అలాగే నాజీల పతనం తప్పదని... ప్రజాశక్తులదే అంతిమ విజయం అని ఢంకా బజాయించి చెబుతుంది. అయితే నాజీల ఎదుగుదల-పతనాల నడుమ లక్షలకొద్దీ సామాన్యులు తమ ప్రాణాలను పోగొట్టుకోవడమే అత్యంత విషాదం. నియంతలు అధికారంలోకి రావడానికి ప్రధాన కారణాలు ఆర్థిక-సామాజిక సంక్షోభం, ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి, ఒక సమూహాన్ని శత్రువులుగా చిత్రించడం, బూటకపు ప్రచారం. జర్మన్ ప్రజలు జాగరూకతతో మెలిగి, ఆ నాటి ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి ఉంటే...? ఈ సందర్భంగా జర్మన్ మతగురువు నీల్ ముల్లర్ (1892-1984) మాటల్ని గుర్తుచేసుకోవాలి:మొదట వారు కమ్యూనిస్టుల కోసం వచ్చారు. నేను మాట్లాడలేదు ఎందుకంటే నేను కమ్యూనిస్టుని కాదు.వారు ట్రేడ్ యూనియనిస్టుల కోసం వచ్చారు. నేను మాట్లాడలేదు - ఎందుకంటే నేను ట్రేడ్ యూనియనిస్టుని కాదు. పిదప వారు కేథలిక్కుల కోసం వచ్చారు. నేను మాట్లాడలేదు - ఎందుకంటే నేను కేథలిక్కుని కాదు. అప్పుడు వారు యూదుల కోసం వచ్చారు. నేను మాట్లాడలేదు - ఎందుకంటే నేను యూదుని కాదు. చివరికి వారు నాకోసం వచ్చారు. నా కోసం మాట్లాడేందుకు ఇంకెవరూ మిగల్లేదు.

# ఉపా పాపాన్ని కాంగ్రెస్ కడిగేసుకోగలదా?

"..స్థూలంగా చెప్పాలంటే, బెయిల్ దొరకడాన్ని కష్టం చేస్తున్నాం, అంతే. ఇప్పుడు మాత్రం అన్ని కేసుల్లో బెయిల్ దొరుకుతోందా, పెద్ద నేరాల విషయంలో, పూర్తి దర్యాప్తు జరిగేదాకా కోర్టు బెయిల్ ఇవ్వడం లేదు కదా, ఇదేమంత అసాధారణం కాదు." ఈ మాటలన్నది పి. చిదంబరం. 2008లో ఉపా చట్టం సవరణ సందర్భంగా చర్చలో చట్టసభలలో ఆయన ఊరడింపు అది. ఆరునెలలో, సంవత్సరాల తరబడో జైలుకు వీలుకల్పిస్తూ, బెయిల్‌ను అసాధ్యం చేసిన సవరణ అది. నిర్వచించిన ప్రకారం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సంఘాలను కట్టడి చేయడం దగ్గర నుంచి, వ్యక్తులకు ఉగ్రవాద హోదా ఇవ్వడం దాకా, ఏ కారణం చెప్పకుండా ఆరునెలలపాటు నిర్బంధించడం దగ్గర నుంచి, ప్రాథమిక సాక్ష్యాధారాల గురించిన కోర్టు సంతృప్తి, అసంతృప్తుల మీద బెయిల్ నిర్ణయం దాకా, నేరం చేయడమే కాదు, నేరం చేయాలనే ఉద్దేశ్యం కూడా నేరం కావడం నుంచి, భారతపౌరులకు నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవలసి రావడం దాకా ఉపాచట్టం, కోరలూ కొమ్ములూ పెంచుకుంటూ బ్రహ్మరాక్షసిగా ఎదిగిపోయింది. పెంచిందీ పోషించిందీ కాంగ్రెస్ అయితే, వేటను వేగవంతం, ఉధృతం చేసింది బిజెపి. వామపక్షాలవారో అప్పటికింకా మిగిలిన ప్రజాస్వామిక వాదులో ఎవరో కానీ, ఇటువంటి క్రూరచట్టం దుర్వినియోగం కావడం గురించి భయాలను పార్లమెంటులో పంచుకున్నారు. ఛ, ఛ, ఈ చట్టం చాలా అరుదైన సందర్భాలలో మాత్రమే ఉపయోగించేది, దుర్వినియోగం ప్రశ్నే లేదు అని చిదంబరం బుజ్జగింపులు పలికారు. సవరణలు ఆమోదం పొందాయి. 2012లో కూడా మరోసారి సవరణలు ప్రవేశించాయి. బెయిల్ నిబంధనల సవరణలు. భయాలు మళ్లీ వ్యక్తమయ్యాయి. ఏవో అభయాలు లభించాయి. 2019లో హోంమంత్రిగా అమిత్ షా, ఉపాకు మరో సవరణ. సంస్థలే కాకుండా వ్యక్తులకు కూడా టెర్రరిస్టు కిరీటం. చిదంబరం లాగా చిద్విలాసపు మాటలు అమిత్ షాకు రావు. ఈ సవరణ చూసి భయపడవలసిన అవసరం టెర్రరిస్టులకే ఉంటుంది అని ముందరి కాళ్లకు బంధం వేశారు. క్రూర ఘోర చట్టం అంటూ చట్టసభలలో కాంగ్రెస్ చాలా గొడవ చేసింది. చివరకు ఓటు మాత్రం ఉబలాటంతో వేసి, బిల్లును గెలిపించింది. గాంధీజీ జాతీయోద్యమంలో చేపట్టిన తొలి అంశాలలో రౌలట్ చట్టం ఒకటి. అత్యంత దుర్మార్గమైన చట్టం అది. దాన్ని నిరంకుశమైనది, పాపిష్ఠిదీ అని గాంధీ అభివర్ణించారు. కానీ, ఉపా ముందు రౌలట్ సాధుజంతువులాగా కనిపిస్తుంది. మరి, ఊపా సందర్భంలో కూడా గాంధీకి ప్రాసంగికత ఉందా? ఇప్పుడు, అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో ప్రధాని మోదీ సమావేశమవుతున్న వేళ, 70 మందికి





పైగా అమెరికన్ ప్రజాప్రతినిధులు ఒక లేఖ రాశారు. భారత్‌లో భావప్రకటనా స్వేచ్ఛకు, మానవహక్కులకు తీవ్ర విఘాతం కలుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారం లభిస్తున్నదని, దాని గురించి బైడెన్ ప్రస్తావించాలని వారు కోరారు. ఉభయ సమాజాలలో నైతిక ప్రభావాలు వేసిన గాంధీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్‌లను వారు ఆ లేఖలో ప్రస్తావించారు. ఉపా పేరు వారు నేరుగా తీయలేదు కానీ, భారత్‌లో మానవహక్కుల గురించి ఉపాను మినహాయించి మాట్లాడలేము. గాంధీ వారసత్వాన్ని చెప్పుకుంటున్న పార్టీ, ఉపా మీద సత్యాగ్రహం కాదు కదా, పెదవి విప్పడం కూడా భాగ్యమై పోయింది. ఓటింగ్ సమయంలో ఏమి చేసినా, చర్చలో విలువల గురించి మాట్లాడుతున్నారు కదా అని సంతోషించాలి. స్టాన్ స్వామి చనిపోయినప్పుడు, ప్రతిపక్ష నాయకులతో కలసి సోనియాగాంధీ కూడా రాష్ట్రపతికి లేఖరాసి, రాజకీయ ఉద్దేశ్యాలతో బంధించిన ఖైదీలను విడుదల చేయాలని కోరినందుకు, ఉపా చట్టం దుర్వినియోగాన్ని ఖండించినందుకు సంబరపడాలి. నిజానికి ఒక జాతీయ పాత్రికేయుడు వ్యాఖ్యానించినట్టు, ఉపాకు వినియోగం, దుర్వినియోగం అంటూ రెండు లేవు. ఉన్నది ఒక్కటే, దుర్వినియోగం. అయితే, ఉపాను రద్దు చేయాలన్న డిమాండ్ ఆ లేఖలో లేకపోవడానికి కాంగ్రెస్ మాత్రమే కారణం కానక్కరలేదు. అనుబంధ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు తక్కువ తినలేదు. ఇప్పుడు హరగోపాల్ పైనా, మరో అయిదుగురి పైనా కేసు ఉపసంహరించిన కెసిఆర్ పార్టీ కూడా 2019లో ఆ ప్రమాదకర సవరణలను ఆమోదించినదే. ఒక న్యాయమూర్తి ప్రస్తావవశంగా అన్నట్టు, నేర విచారణా ప్రక్రియే శిక్షగా పరిణమించడానికి పెద్ద ఉదాహరణ ఉపాచట్టం. ఈ చట్టం ద్వారా అరెస్టయిన వారికి చివరకు శిక్షలు పడడం చెప్పుకోదగ్గ శాతంలో లేదు. కానీ, రెండు దశాబ్దాల దాకా ఈ ప్రక్రియలో బాధితులైన వారున్నారు. ఢిల్లీ హింసాకాండ పేరుతో నమోదయిన ఉపా కేసుల్లో అత్యధికులకు ఇంకా మూడేళ్ల నుంచి బెయిల్ రానేలేదు, పోనీ విచారణ ప్రక్రియ మొదలయిందా అంటే అదీ లేదు. ఈశాన్య రాష్ట్రాలతో, కశ్మీర్‌తో, అస్సాం, ఝార?ండ్, కేరళ లతో పోలిస్తే కూడా తెలంగాణలో ఉపా కేసులు తక్కువే కావచ్చును కానీ, ఈ కేసులు సమాజంలో క్రియాశీల ఆచరణలో ఉన్న ప్రజాస్వామిక వాదులందరినీ ఆవరించాయి. ఉపా కేసులకు ఎన్ఐఎకు ఉన్న ముడి కారణంగా, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలో ఎవరి ప్రమేయం ఎంతో తెలియదు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన కేసులను మధ్యలో ఎన్ఐఎ స్వాధీనం చేసుకోగలదు, విచారణలో పాలుపంచుకోగలదు. గతంలో ఉన్నట్టు, శాంతిభద్రతల విషయంలో రాష్ట్రాలకు పరిధి, స్వతంత్రత లేదు. ఫెడరలిజానికి ఇంతటి నష్టం చేయడంలో కాంగ్రెస్ పాత్రే మొదటిది, ఘనమైనది. ఈ రోజు దేశంలో ఏర్పడిన వాతావరణానికి కావలసిన ప్రాథమిక సదుపాయాలన్నీ కాంగ్రెస్ పార్టీయే సమకూర్చిపెట్టింది. ఈ విషయంలో బిజెపియే నయం. 2008లో చిదంబరం సవరణ చేస్తున్నప్పుడు, దాన్ని వ్యతిరేకించకపోగా, మరింత కఠిన నిబంధనలు ఉండాలని కోరింది. యుపిఎ హయాంలో అవతరించిన ఎన్ఐఎను స్వాగతించి, తన పాలనలో మరింత విస్తృతంగా లాభదాయకంగా ప్రయోగించసాగింది. ఇదంతా రాజకీయ తీవ్రవాదులను, తీవ్ర అసంతృప్తులను, మిలిటెంట్ ప్రజాకార్యకర్తలను మాత్రమే కాదు, తనను కూడా నష్టపరుస్తున్నదని కాంగ్రెస్ గుర్తించేసరికి పుణ్యకాలం గడచిపోయింది. భ్రష్టులైన మిత్రపక్షాలు, ప్రాంతీయపక్షాలు, అవకాశవాదంతోనో, భయంతోనో కేంద్రానికి సాగిలపడుతున్నాయి. ఆర్థికరంగంలోను, శాంతిభద్రతల రంగంలోను దర్యాప్తుసంస్థల కొరడాలకు మునుపటి పెద్దమనుషులు కూడా కుంగిపోయారు. ఎదురులేనితనం పెరిగిపోయింది. కొనప్రాణంతో ఉన్నప్పుడు కానీ కాంగ్రెస్‌కు ప్రజాస్వామ్యం ఆర్తనాదం వినిపించలేదు. ఈ మధ్య కాలంలో ప్రజాస్వామిక స్వరం కాంగ్రెస్ నుంచి తరచుగా వినిపిస్తున్నది. ఉపా వంటి చట్టాన్ని, తరువాత కాలంలో టాడాను రూపొందించి, అమలు చేసినందుకు కనీసం పశ్చాత్తాపాన్ని ప్రకటించి ఉండవలసింది. చిదంబరం, కపిల్ సిబల్ వంటి వారు తమ పత్రికావ్యాసాలలో గతంలో చేసిన నేరాలను ఒప్పుకున్నా బాగుండేది. కనీసం కొన్ని తప్పులనైనా అంగీకరించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉన్నది. రాహుల్ గాంధీ జోడోయాత్రలో దేశంనాడిని తెలుసుకోవడానికి ప్రయత్నించినట్టే కనిపించింది. అతనికి రెండు బాధ్యతలున్నాయి. కాంగ్రెస్‌ను బతికించుకోవడం, భవిష్యత్తులో ఇటువంటి విపత్కర పరిస్థితి రాకుండా, ఏకస్వామ్యపు, మతస్వామ్యపు అవలక్షణాలను తొలగించి, సామరస్య సహజీవన విలువలను పునరుద్ధరించడం. ఆ కర్తవ్యాన్ని అతను గుర్తించాడా? గుర్తించినా నెరవేర్చగలడా? కర్ణాటక ఎన్నికల నేపథ్యంలో, అక్కడ అప్పటి బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న విభజన విధానాలను ఎదుర్కొనడం గురించి చర్చలో, జోడో యాత్రలో పాల్గొంటున్న యోగేంద్ర యాదవ్ ఒక మాట అన్నారు. 'ఇప్పుడు కాంగ్రెస్ మాట్లాడడానికి, చేయడానికి అతి కొద్ది అవకాశం మాత్రమే ఉన్నది, దాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకుంటూ, అవకాశాన్ని పెద్దది చేసుకోవాలి'. నిజమే కావచ్చు, స్వయంగా తన ఉనికే ప్రశ్నార్థకమైనప్పుడు జాగ్రత్తలు అవసరం కావచ్చు. కానీ, అనేక కీలక సందర్భాలలో కాంగ్రెస్ మౌనం కానీ, మతతత్వంతో రాజీపడడం కానీ, వ్యూహమో, ద్రోహమో అర్థం కాదు. మరి అతి పెద్ద అంశమయిన ఉపా రద్దు అన్న నినాదాన్ని కాంగ్రెస్ బాహాటంగా స్వీకరించగలదా? పోనీ, ఆ ఆకాంక్షను సానుభూతితో మాత్రమే కాదు, స్వచర్మ రక్షణ కోసం కూడా పరిశీలనలో ఉంచగలదా?

దేశంలోని వివిధ ప్రజాస్వామిక సంస్థలు, ఉద్యమాలు, దళిత బహుజన ప్రజాశ్రేణులు మెరుగైన హక్కుల వాతావరణానికి ప్రతీకగా ఉపా రద్దు డిమాండ్‌ను ప్రతిపక్షాల ముందు, ప్రజల ముందు పెట్టగలవా? హైదరాబాద్ గుండా జోడోయాత్ర వెడుతున్నప్పుడు, ప్రొఫెసర్ హరగోపాల్ రాహుల్ గాంధీని అడిగారు, ఉపా చట్టం మీద మీరు ఒక వైఖరి తీసుకుని ప్రజాస్వామిక శక్తులకు బలం ఇవ్వాలని. అప్పటికే హరగోపాల్ మీద ఉపా ఉన్నది కానీ, అది పోలీసులకు తప్ప ఆయనకు తెలియదు. రాహుల్ గాంధీ సాలోచనగా విన్నారు. బహుశా, దేశంలో ఇంకా అనేక చోట్ల పౌరసమాజ ప్రతినిధులు ఇదే ఆకాంక్షను, ఇతర సమస్యలను రాహుత్‌తో పంచుకుని ఉంటారు. ఆ చట్టాన్ని చూసి భయపడేవాళ్లు, దాన్ని వ్యతిరేకించేవాళ్లు, టెర్రరిస్టులు కానక్కరలేదని గ్రహించి ఉంటారు.

# యుద్ధానంతర శోకగీతం

నువ్వు వచ్చావు కదా
ఈ చిత్తడి సాయంత్రం
చలిలో పెనుగాలులహోరు వలయంలో
సన్నని దారుల గుండా లోతైన లోయల దాటి
పాములా వంకరలు తిరుగుతూ ప్రవహిస్తున్న
వంకలు వాగులు నదుల మీదుగా ఈది
శిఖరాలపై ఎగిరి
నీదైన నీదాని కోసం నీకు నువ్వు ఓడిపోయి
నిన్ను నువ్వు త్యజించి
రాజమహాలు నుంచి రంగుల చక్రంలోంచి
ఈ ఇనుప చువ్వల చట్రం నుంచి
చుట్టుముట్టిన అలవికాని కాంక్షల నుంచి
అబద్ధపు జీవనంలోంచి
బయల్పడుతూ బయట పడుతూ
ఒకపెద్ద నిప్పుల కుంపటిని మోస్తూ
ఒక అపకీర్తి వాదనను భరిస్తూ
ఇన్ని కత్తుల వంతెనల్ని దాటుకుంటూ
ఇన్ని గొంతు మీది
అడకత్తెరల్ని పక్కకు తోసేసుకొంటూ
ఇక్కడి ఈ సమాధుల వనంలోకి
ఈ శ్మశాన ప్రశాంతతలోకి
గెలవ ప్రయత్నించి పోరాడి ఓడిపోయి
మరణించిన నీ ప్రియ చెలికాడిని

బతికించడానికై కదా
వో జీవన రవళివై వచ్చావు
ఈ క్రూర ఘోర మృగారణ్యంలో ఒక్కర్తివి నువ్వు
రక్తం వర్షిస్తున్న పాదాల్ని లెక్కచేయక
సాగిన ఒంటరి దారివి నువ్వు
దారంతా పరుచుకున్న నరికే కత్తుల్ని దూసే బా
లెక్కచేయక నడచిన పాదానివి నువ్వు
నిజంగా ఒక సాహసానివి
ఒక అద్భుత చరిత్రవి
నైతిక అనైతికాల మధ్య
మనసు మాత్రమే చూడగల సరళ రేఖవి
గొప్ప ముగింపునకు శ్రీకారానివి
ఎన్ని యోజనాల దూరమో
ఎన్ని యుగాల యుద్ధమో
ఇంకా సాగుతూనే ఉంది !
మసీదు గోడల మీదనో
మందిర గోపుర కలశాల పైనో
పావురాల కుత్తకలు తెగనిదెప్పుడు
నువ్వూ నేను ఒక్కరిమే కాదు బీ
ప్రేమ ఎప్పుడూ
ఒక కళింగ యుద్ధానంతర శోక గీతం
రా ... నా ప్రియ నెచ్చెలీ ...



నన్ను అనునయిస్తూ
ఈ చలనరహిత శయన మందిరంలోకి
నిర్భయ ప్రపంచంలో రేపు
మనం తొలి పొద్దయి ఉదయిద్దాం!

- లోసారి సుధాకర్

## బెల్లం పెల్లి సర్కిల్ లో పూలే విగ్రహం పెట్టాలి



మున్సిపల్ చైర్మన్ వినతి పత్రం అందజేసిన తెలంగాణ బీసీ జాగృతి

మంచిర్యాల బ్యూరో, జూన్ 22, ప్రజాపాలన:జిల్లా కేంద్రంలో ని బెల్లంపల్లి చౌరస్తా సర్కిల్లో పూలే విగ్రహం పెట్టాలని తెలంగాణ బీసీ జాగృతి మంచిర్యాల పట్టణ కమిటీ తరపున మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లకు గురువారం వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ పాలకవర్గం లో చర్చించి ఎజెండాలో చేర్చి తగిన అనుమతి కోసం మున్సిపల్ పాలకవర్గంలో తీర్మానం చేయాలని, జిల్లా కలెక్టర్ కు సిఫారసు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల మల్లేష్, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పెద్దపల్లి సూరన్న, ఠాగూర్ హిమ్మత్ సింగ్ , పట్టణ కార్యదర్శి వెన్నంపల్లి రవి, ఎంబడి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మిలీనియం టాలెంట్ హై స్కూల్ జీవిఅకాడమీ నందు ఘనంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



మధిర రూరల్ జూన్ 22 ప్రజాపాలన ప్రతినిధితెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మధిరలోని మిలీనియ%శీ% టాలెంట్ హై స్కూల్ జీవి.అకాడమీ నందు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం మనకు సిద్ధించిందన్నారు. 1956 నుంచి అమరవీరుల వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశారన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా వారిని స్మరించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ రాజేశ్వరి, డి.మోహన్, ఉపాధ్యాయ ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



మధిర జూన్ 22 ప్రజా పలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దశభి ఉత్సవాల్లో భాగంగా నేడు అమరవీరుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి సెంటర్ లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించిన అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన జరిగిన అమరవీరుల సంస్కరణ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విద్యాలత,వార్డ్ కౌన్సిలర్ ఇక్బల్,వార్డ్ కౌన్సిలర్ అప్పారావువార్డ్ కౌన్సిలర్ మాధురివార్డ్ కౌన్సిలర్ మాధవి,వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు ,వార్డ్ కౌన్సిలర్ రజినివార్డ్ కౌన్సిలర్ సులోచనవార్డ్ కౌన్సిలర్ గాంధీ , మునిసిపల్ కమీషనర్ రమాదేవి, మునిసిపల్ ఆర్ఏ మేనేజర్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరులారా మీకు వందనాలు..



ఎర్రుపాలెం జూన్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): నేడు తెలంగాణ అమరుల స్మరించుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ అమరుల దినోత్సవం కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన.ఎంపీడీవో కార్యాలయం నందు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎంపీపీ మాట్లాడుతూ ఎందరో ఉద్యోగులు ,యువతి, యువకులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణని వాళ్ల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు చేసుకుంటున్నామన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎమ్మార్వో తిరుమల చారి ,ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ ప్రభాకర్ ,కార్యాలయం సిబ్బంది, నాయకులుఎంపీటీసీ యస్ కిషోర్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్, మహిళా ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సామాజిక సేవయే లక్ష్యంగా నేతల కేర్ ఫౌండేషన్ ఏర్పాటు : న్యాయవాది రాధిక రావు



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): నిస్వార్థంగా చేసే సేవలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని ప్రముఖ న్యాయవాది రాధికా రావు అన్నారు. వృత్తి తో పాటు ప్రవృత్తిగా సామాజిక సేవ చేయడమే లక్ష్యంగా నేతల కేర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేయడం హర్షణీయమని ఆమె తెలిపారు. నగరంలోని ఓ హెూటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ లోగోను వ్యవస్థాపకురాలు పద్మశ్రీ నేతల, మేనేజింగ్ ట్రస్టీ శ్రీకాంత్, సామాజికవేత్త జయచంద్ర రెడ్డి లతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక సేవకు యువత ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థితికి వెళ్లినా కూడా రాని సంతోషం సామాజిక సేవ ద్వారా వస్తుందని అన్నారు. దేశానికి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేసేలా ఫౌండేషన్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని అన్నారు. దేశ సైన్యంలో సేవలందించిన తన తండ్రి చిట్టి బాబు ఆశయం మేరకు ఫౌండేషన్ స్థాపించినట్లు మేనేజింగ్ ట్రస్టీ శ్రీకాంత్ తెలిపారు. అవసరం ఉన్న ప్రతి పేద వాడిక తమ ఫౌండేషన్ ద్వారా సహాయం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. పేద విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలతో పాటు మొత్తం 56 రకాల సేవలను అందించనున్నట్లు చెప్పారు.వచ్చే ఏడాది కల్లా నగరంలో పేద ప్రజల సౌకర్యార్థం మూడు ఉచిత అంబులెన్స్ లను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ ప్రసాద్, పృథ్వీధర్ రావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్లలో ఒరగబెట్టిందేమీ లేదు..





ప్రజా పాలన ప్రతినిధి కొందుర్గులి కొందుర్గు మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రజాధనాన్ని వృధా చేస్తూ, తెలంగాణ వచ్చి పదేళ్లు పూర్తవకముందే, ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదేళ్లకే బిఆర్ఎస్ పార్టీ తన రాజకీయ లబ్దికోసం దశాబ్ది ఉత్సవాలంటూ ఆర్భాటంగా పలు కార్యక్రమాలు చేపట్టిందని ఈ తొమ్మిది పాలన లో తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ ఒరగబెట్టిందేమీ లేదు అనీ విమర్శించారు. 9 ఏళ్ల పాలనలో ప్రజలను బిఆర్ఎస్ దగా చేసింది, బిఆర్ఎస్ దగా పాలనను ప్రజలకు తెలిసేలా దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొందుర్గు మండల కేంద్రంలోని దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రజలు తమ గోతి తామే తవ్వుకున్నట్టుగా ఉంటుందని ఇంకా మిగిలి ఉన్న ప్రభుత్వ స్థలాలను భూములను ప్రైవేట్ కంపెనీలకు అమ్మ జుపుతాడని తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికైనా మేల్కొని గతంలో చేసిన తప్పు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రస్తుతం తమ భవిష్యత్తు తమ చేతిలోనే ఉందని మళ్లీ తప్పుడు ఆలోచనలతో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇంకేమైనా ఒరగబెడుతుందేమో అని ఆశపడి జీవితాలను నాశనం చేసుకోవద్దు చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం ఉండదని ఇప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీ లోన్స్ అని బీసీ లోన్స్ అని ప్రజలను మభ్యపెడుతున్నారని కొంచెం లోతుగా ఆలోచించి జీవితాలను కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి కొందుర్గు, మండల యువజన యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అంజి రెడ్డి , రాజు ఎంపీటీసీ, తంగడపల్లి మాజీ సర్పంచ్ %ం% కొందరు మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ గౌడ్, విశ్వనాథ్పూర్ మాజీ సర్పంచ్ మల్లయ్య, మహిపాల్ రెడ్డి, డిప్టి సర్పంచ్ యాదయ్య ,శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, యాదగిరి, అంజి, విజయ్, గోపాల్ రెడ్డి, ఈశ్వర్, రెడ్డి రవి,సురేందర్ రెడ్డి, నర్సింలు, నరేష్, శ్రీకాంత్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం.. తాసిల్దారుకు వినతిపత్రం



మధిర రూరల్ జూన్ 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులులితెలంగాణలో ఓటమి భయంతోనే కెసిఆర్ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సున్నాటిపిసిసి అధ్యక్షులు లిశ్రీ రేవంత్ రెడ్డిశాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్కఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనం ని దుర్వినియోగం చేస్తునందుకు నిరసనగా మధిర కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు నిరసన ర్యాలీ నిర్వహించి మధిర తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలో ఏం అభివృద్ధి చేసిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృధా చేస్తూ, తెలంగాణ వచ్చి పదేళ్లు పూర్తవకముందే, ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదేళ్లకే బిఆర్ఎస్ పార్టీ తన రాజకీయ లబ్దికోసం దశాబ్ది ఉత్సవాలంటూ ఆర్భాటంగా పలు కార్యక్రమాలు చేపట్టింది, ఈ తొమ్మిది ఏళ్ల పాలన లో తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ ఒరగబెట్టిందేమీలేదు అని కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య,ఫీజ్ రీయంబర్స్ మెంట్,ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి,పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు,దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి,పోడు భూములకు పట్టాలు,రైతు రుణ మాఫీ, 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు,ధరణి పేరుతో పేద ప్రజల భూములు గుంజుకుంటున్నా బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పేదలను నట్టేట ముంచారు అని తెలంగాణ లో బాగుపడ్డ ఏకైన కుటుంబం కల్వకుంట్ల కుటుంబం అని మీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు అని అన్నారుఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లి మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లివేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండారు నరసింహారావులి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు. మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోనాధని కుమార్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితుమాటి నవీన్ రెడ్డిలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు లికోరంపల్లి చంటిలి సేవాదళ్ అధ్యక్షుడు లిఆదూరి శ్రీనివాస్లి సర్పంచ్ లిమదార్ సాహెబ్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, బొమ్మ కంటి హరిబాబులి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు లిషేక్ బాజీలి డివిజన్ కమిటీ అధ్యక్షులు లిమాగం ప్రసాద్, బొల్లెద్దు రాజేంద్ర, మోదుగు బాబు, మైలవరపు చక్రి, ఆదిమూలం శ్రీనివాసరావు, మహమ్మద్ రహీం, కరిముల్లా, కృష్ణారావు, పుట్ట పుల్లారావులి మొదలవారు పాల్గొన్నారు

## ఎందరో అమరుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ..



ఎర్రుపాలెం జూన్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర దశాబ్దాలు ఉత్సవాల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం చివరి రోజున అమరుల సంస్మరణ దినోత్సవం ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు. నిరుద్యోగులు, విద్యార్థులు, అతి సామాన్య ప్రజానీకం,ఉద్యోగులు ,ప్రతి ఒక్కరు త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సేవ రామకృష్ణ, పంబి సాంబశివరావు, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష ,ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, స్థానిక సర్పంచి మొగిలి అప్పారావు ,ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి, పెద్ద గోపవరం ఎంపీటీసీ కిషోర్ బాబు, మండల యువజన అధ్యక్షుడు కొండే పార్టీ సాంబశివరావు, పెద్ద గోపవరం సర్పంచి ఇనపనూరు శివాజీ, మండల కాదన్న శ్రీనివాస్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షులు పులి.శిరీష ,మహిళా కార్యదర్శి సరోజిని ,గుర్రాల పుల్లారెడ్డి, నాయకులు దేవరకొండ నిర్మల ,ప్రభాకర్, చిరంజీవి, బీసీ నాయకులు మల్లవరపు బాలాజీ, మధిర వ్యవసాయ మార్కెట్ నూతన మార్కెట్ డైరెక్టర్ గా ఎన్నికైన తలుపులు విజయబాబు, గోపారం సొసైటీ డైరెక్టర్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ షేక్ హుస్సేన్ ,ఎర్రుపాలెం టౌన్ పార్టీ అధ్యక్షులు చెన్నం రాము ,కార్యదర్శి ఇనపనూరు భాస్కరరావు, మండల నాయకులు వెంకన్న, గొల్లపూడి యాకోబు , శ్రీ పాలచెట్టి తిరుపతిరావు, షేక్ బాబు సాహెబ్ ,షేక్ ఇమామ్ సాహెబ్ ,పులి నాగయ్య ,పరిటాల అప్పారావు, పల్లి కంటి సుధీర్ దేవరకొండ రవి ,మల్లవరం బాలాజీ ,సకుర్తి ప్రభాకర్ రావు ,తోటపల్లి బాలరాజు, అభిమానులు ,తెలంగాణ కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన అమరులైన వారందరికీ ఘనంగా నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## బట్టిని పరామర్శించిన ఎర్రుపాలెం కాంగ్రెస్ నాయకులు..



ఎర్రుపాలెం జూన్ 22 (ప్రజా పాలన ప్రతినిధి): పీపుల్స్ మార్చ్పాదయాత్రలో భాగంగా తెలంగాణ సీఎల్పీ నేత మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు బట్టి విక్రమార్క నల్గొండ జిల్లా నకరికల్లు నియోజకవర్గం లో కేతేపల్లి గ్రామం లో జరిగిన పాదయాత్రలో అస్వస్థతకు గురైన సందర్భంగా ఎర్రుపాలెం మండలం సంబంధించిన కాంగ్రెస్ నాయకులు గురువారం కలిసి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు .వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని మరల పాదయాత్రను ప్రారంభించి ప్రజ దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. ఎరుపాలెం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్మాయిల్,సీనియర్ నాయకులు కంచర్ల వెంకట నరసయ్య ,పిల్లి బోసు బాబు, దేవరకొండ ఏడుకొండలు, యూత్ నాయకులు సురంశెటి. రాజేష్ ,రోశయ్య, బంటు శ్రీనివాసరావు, పరామర్శించిన నాయకులు.

## మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఇంటింటి బిజెపి



మధిర జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధి లో ఎస్సీ కాలనీ పోలింగ్ బూత్ నెంబర్ 183 లో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో సహచర బిజెపి నాయకులతో కలసి పాల్గొన్న బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావులిప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పథకాలు ప్రతి ఇంటి ఇంటికి వివరిస్తూ లిబూత్ అధ్యక్షులు చిరపంగి అనుబాబులి ఆధ్వర్యంలో కరపత్రాలు ఇవ్వటం జరిగినది. ఈ సందర్భంగా లిజిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావులి మాట్లాడుతూ లిఅంత్యోదయ స్పూర్తితో గరీబ్ కళ్యాణ్ యోజనలి పేదలకు ఉచితంగా రేషన్ ద్వారా బియ్యం పంపిణి జరుగుతున్నది,అదేవిదంగా జన్ ధన్ ఖాతాల ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థతో పేదలకు అనుసంధానం, లిప్రధాన మంత్రి స్వనిది యోజనలి ద్వారా వీధి వ్యాపారులకు రుణాలు పేదలకు అనేక సంక్షేమ పధకాలు ప్రజలకు అందుతున్నాయి, అదేవిదంగా లిరైతు సంక్షేమానికి పెద్దపిట కిసాన్ యోజన, ఫసల్ భీమా, ఎరువుల సబ్సిడీలి వంటి ఇంకా అనేక రైతు సంక్షేమానికి పెద్ద పిట వేశారు, లిప్రజలకు ఉచితంగా చికిత్స ఆయుష్మాన్ భారత్ ద్వారా లిఆరోగ్య భీమా కావేరేజ్లి ఇస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానిది. ప్రతి లిగ్రామపంచాయతీ లకు ఎక్కువ నిధులులి ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం. లివేల కోట్లతో జాతీయ రహదారులు హైవే నిర్మాణాలులి తదితర ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు భారతీయ జనతాపార్టీ చేపట్టినది. తెలంగాణ లో బిజెపి కి అధికారం ఇవ్వాలని, బిజెపి తోనే తెలంగాణలో ప్రతి గ్రామ, పట్టణ, మున్సిపాలిటీ లు అభివృద్ధి చెందుతాయని అని అన్నారు. అవినీతి లేని పరిపాలన ప్రజలు కోరుతున్నారని, లితెలంగాణ రాష్ట్రము లో వొచ్చేది బిజెపి ప్రభుత్వం మేలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ అధ్యక్షులు లిపాపట్ల రమేష్లి బిజెపి జిల్లా అధికారప్రతినిధి లిరామిశెట్టి నాగేశ్వరావులి, జిల్లా కార్యవర్గ సభ్యులు లికుంచం కృష్ణారావులి పట్టణ ప్రధాన కార్యదర్శి లిబియ్యవరపు రామకృష్ణలి,లిఖాజామియాలి బూత్ సభ్యులు లివై అఖిల్లి లిభాను,రాజేష్లి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ మే, స్మార్ట్ జి సి ప్రో ఆధ్వర్యంలో హైబ్రిడ్ ఏవియేషన్ డిప్లమా కోర్సు ప్రారంభం...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ఏవియేషన్ రంగంలో ఉద్యోగాల కల్పనకు స్మార్ జీసీ ప్రొ ఎడ్యుటేక్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో హైబ్రిడ్ ఏవియేషన్ డిప్లమా కోర్సును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియా ఎంట్రప్రైజేస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్. గ్లోరి స్వరూప తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా వృత్తిపరమైన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భారత ప్రభుత్వ ఉడాన్ పథకంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో దేశంలో అనేక రాష్ట్రాల్లో కొత్త ఏయిర్పోర్టులు ఏర్పాటవుతున్నాయన్నారు. వాటికి తగినంత మానవవనరులు అవసరం ఉంటుందని, అందులో భాగంగా చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న యువతీ యువకులకు రంగంలో శిక్షణ ఇచ్చి వంద శాతం ప్లేస్మెంట్ కల్పించేందుకు గాను ఆర్నెళ్ల వ్యవధి కలిగిన ఈ కోర్సును ప్రవేశపెట్టామన్నారు. ఈ కోర్సును పూర్తి చేసిన వారికి ఎయిర్పోర్టుల్లో వారి నైపుణ్యాన్ని బట్టి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. థియరీ, వర్చువల్ గా శిక్షణ ఇస్తారని, నేరుగా కూర్చున్నచోటే విమానంలో ఉన్న సాంకేతిక నైపుణ్యాలను బోధిస్తామన్నారు. ఇతర వివరాలకు www.nimsme.org వెబ్సైట్ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ జీసీ ప్రొ ఎడ్యుటేక్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఆపరేషన్స్ సునీష్ ఎంఎస్, నిమ్సే మే ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ దీబ్యేందు చౌదరీ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## యూరియా,డిఏపి,ధరలను నియంత్రించాలి

**రైతు సంఘం అధ్యక్షుడు మారుతి పటేల్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సురేష్ చారి,జూన్ 22): జిల్లా కేంద్రంలోని ఎరువుల దుకాణాలలో యూరియా, డిఏపి, ధరలను నియంత్రించాలనీ డిమాండ్ చేస్తూ గురువారం అడిషనల్ కలెక్టర్ రాజేశం కు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగాడే మారుతి పటేల్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మారుతి పటేల్ మాట్లాడుతూ ఆరుగాలం ఎంతో కష్టపడి పంటల మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి సలహాలు సూచనలు అందించడం లేదని అన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు యూరియా,డిఏపి, అందించాల్సి ఉండగా సక్రమంగా సరఫరా చేయడం లేదన్నారు. అంతే కాకుండా రైతుల నుండి ఫెర్టిలైజర్స్ దుకాణాల వ్యాపారులు అడ్డగోలుగా దోచు కుంటున్నప్పటికి ఇక్కడ పట్టించుకునే అధికారులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో కొన్ని ఏళ్ల నుండి పాతుకు పోయిన ఓ అధికారి ఫెర్టిలైజర్ షాప్ ల యజమానులతో కుమ్మక్కై పెద్ద ఎత్తున సొమ్ము కాజేసుకుంటున్నాడని అన్నారు. ఫెర్టిలైజర్ దుకాణాలను జిల్లా అధికారులు స్వయంగా పర్యవేక్షించి అధిక ధరలకు విక్రయించే దుకాణాలపై తగు చర్యలు తీసుకోవాలని, రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు నారాయణ,సదు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

మహేశ్వరం:రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ఆదేశానుసారం ఈఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం నాదర్గుల్ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి అనంతరం దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం మేయర్ పారిజాతా నరసింహారెడ్డి మాట్లాడుతూ దశాబ్ద ఉత్సవాల్లో పేరుతో ప్రజల ధనాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు వాడుకుంటున్నారని అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి, బంగారి బాబు,హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల అందోళన..అరెస్టు

రంగారెడ్డి:ఎల్బీనగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నేతలు భారీగా పాల్గొన్నారు. పోలీసులు ప్రదర్శనను అడ్డుకున్నారు. అందోళనకారులు కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని అడ్డుకున్నారు. మల్రెడ్డి రాంరెడ్డి తో సహా పలువురు నేతలను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.

## కాంగ్రెస్ నేతల అరెస్టు దుర్మార్గం: ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్:ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ నిరసనలు వ్యక్తం చేసే హక్కు ఉంటుంది. ప్రజల హక్కులను కాలరాసే విధంగా కేసీఆర్ ప్రవర్తిస్తున్నారని ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ నాయకులను అరెస్టులు చేయడం దుర్మార్గం. అప్రజాస్వామికంగా ప్రవర్తిస్తే తగిన గుణపాఠం చెపుతాం. అరెస్టులు చేసిన నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.

## అస్తిత్వం ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటం

**అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం**

**సర్పంచుల ఫోరం అధ్యక్ష, కార్యదర్శి**



సైదాపూర్ /ప్రజాపాలన :అన్ని రంగాల్లో అమలైన వివక్షకు వ్యతిరేకంగా తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం తెలంగాణ ఉద్యమం కొనసాగిందని సర్పంచుల ఫోరం అధ్యక్ష ,కార్యదర్శి చందా శ్రీనివాస్, కాయిత రాములు అన్నారు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అమరవీరులను స్మరించుకొని వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని సైదాపూర్, లస్మ న్నపల్లి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచులు మాట్లాడుతూ ...ఆరు దశాబ్దాల పాటు తొలి, మలిదశ ఉద్యమం త్యాగపూరితమైందని అన్నారు.తెలంగాణ ఉద్యమం అణచివేతను ,హింసను లెక్కచేయకుండా ప్రజలు కొనసాగించారని పేర్కొన్నారు. 1969 తొలి దశ ఉద్యమంలో వందల మంది వీరులు పోలీస్ కాల్పుల్లో అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అహింసాయుతంగా ,శాంతియుత పంతాలో జరిగిన మలిదశ ఉద్యమంలో ఎంతోమంది యువతి, యువకులు, విద్యార్థులు ,పౌరులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని వారి అమరత్వం వెలకట్టలేనిదని తెలిపారు. స్వరాష్ట్ర సాధన కోసం విలువైన ప్రాణాలను అర్పించిన అమరులందరూ చిరస్మరణీయులని కొనియాడారు .నేడు రాష్ట్రం సాధిస్తున్న ఉజ్వల ప్రగతిలో వారి త్యాగం దేదిప్యమానమై ప్రతిపలిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీలక్ష్మి, శ్రీనివాస్ ఉపసర్పంచ్లు,వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న ఆరుట్ల లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం.మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ



ఇబ్రహింపట్నం జూన్ తేది 22 ప్రజాపాలన ప్రతినిధి:ఈ నెల 25 తేదీన ఆరుట్ల లో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండలేమూర్ మాజి సర్పంచ్ పోచమోని కృష్ణ ప్రజలను కోరారు.ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ,శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆరుట్ల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 1.30 వరకు ఉంటుందని చెప్పారు. ఈ శిబిరం లో నగరంలోని శంకర కంటి ఆసుపత్రికి సంబంధించిన నైపుణ్యం కలిగిన కంటి వైద్యులు పాల్గొని పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. కంటికి సంంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా పరీక్షలు నిర్వహిస్తారని, ఆపరేషన్ అవసరం ఉన్నవారిని నగరంలోని శంకర కంటి ఆసుపత్రి కి వారి బస్సులోనే తీసుకుపోయి ఉచితంగా ఆపరేషన్ చేసి మళ్లీ ఇక్కడ వదిలేస్తారు అని తెలిపారు.చిన్న పిల్లలనుండి పెద్దవారికి కూడా పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని ఆయన అన్నారు. శుక్లం వుండి ఆపరేషన్ కు అహఅర్హులైన పేదవారికి డాక్టర్ల సలహా మేరకు పూర్తిస్థాయిలో కంటి ఆపరేషన్స్ చేసి కంటి లోపల(ఐ ఒ ఎల్) అమర్చగలరని తెలిపారు.15 సం: రాల లోపు పిల్లలకు సాధారణ కంటి సమస్యలు, మెల్లే కన్ను, శుక్లం,కంటి నుండి నీరు కారుట, దెబ్బలవల్ల సంభవించిన నల్లగుడ్డు సమస్యలకు ఉచితంగా వైద్యం అందిస్తారని చెప్పారు. ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని మండలంలో ని ప్రతి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఇతర ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొని రావాలని ఆయన కోరారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం




బోనకల్ జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజున గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు అమరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ ఉద్యమంలో అసువులు బాసి ఆత్మబలిదానాలు చేసిన అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంపీపీ మాట్లాడుతూ అమరవీరుల త్యాగం ఫలితంగా మనకు తెలంగాణ వచ్చిందని, అమరవీరులు వారి ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశారని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో వారిని స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్, తాసిల్దార్ చివుగుల రమణి, ఎంపీ ఓ వ్యాకరణ సుబ్రహ్మణ్య శాస్త్రి, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మండల విద్యాశాఖ అధికారి ఇందిరా జ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు,అధికారులు మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాన్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

మంచిర్యాల టౌన్, జూన్ 22, ప్రజాపాలన: డ్వాన్ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు



డిమాండ్ చేశారు. గురువారం డ్వాన్ హై స్కూల్ ముందు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నస్పూర్ మండలంలో సిసిసి కార్నర్ వద్ద ఉన్న డ్వాన్ హై స్కూల్ లో కనీసవసతులు లేకుండా పాఠశాలను ఏర్పాటు చేయడం నస్పూర్ మండల ట్రస్మా అధ్యక్షుడు విష్ణువర్ధన్ ఇష్టరాజ్యమా అని ప్రశ్నించారు.జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చిన ఇప్పటికి కూడా విద్యాశాఖ యంత్రాంగం స్పందించలేని పరిస్థితి ఉందని ఆరోపించారు. పాఠశాలకు సంబంధించి ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవని నాలుగు రూములు తీసుకొని అందులో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు చదువుకునే విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు ఒకే తరగతి గదిలో 4వ తరగతి 5వ తరగతి పిల్లలను కూర్చోబెట్టి పాఠాలు చెప్పడం సిగ్గు చేటు అని అన్నారు. అన్ని వసతులు కల్పించిన తర్వాతే పాఠశాలను ప్రారంభిస్తామని యాజమాన్యం హామీ తో ధర్నా విరమించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి యాజమాన్యం పై చర్యలు తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నస్పూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు బండి సత్యనారాయణ ఈదునూరి అభినవ్ మండల సహాయ కార్యదర్శి పల్లవేణి రాకేష్ నాయకులు వినయ్ కుమార్ అఖిల్ విష్ణు రిషికేష్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మూగ వ్యక్తిని ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి అప్పగించిన ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది




మధిర రూరల్ జూన్ 22 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది.టాప్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యం బాగోలేక ఆసుపత్రిలో చేరిన గుర్తు తెలియని వ్యక్తి సరైన తిండి లేక చూసే దిక్కు లేక మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో ఇబ్బంది పడుతున్న మూగ వ్యక్తిని మధిర ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మానవతా దృకృథంతో జాలిపడి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల జ్యోతి రామకృష్ణ అనాధ ఆశ్రమానికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా దిక్కులేని వారికి అభాగ్యులకు అనాధలకు తోడుగా ఉంటున్న ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకుల సేవలు అనిర్వచనం అని వారి సేవకు తగిన తోడ్పాటు ఆర్థికంగా మరి ఇతర విషయంలో కానీ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ వారి సేవలను కొనియాడారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణా సమాజాన్ని దగా చేస్తున్న కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



ఇబ్రహీంపట్నం జూన్ తేది 22 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో కేసిర్ పది తలల రూపంలో ఉన్న దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారగొండ వెంకటేష్ మాట్లాడుతుకేసీఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రజలను దగా చేస్తున్నారు అన్నారు.కేసిర్ ప్రభుత్వం లో సబ్బండవర్గాలు ఎవరు సుఖంగా లేరు అన్నారు.దళిత బంధు పేరుతో దళితుల దగ్గర సొంత పార్టీ ఎమ్మెల్యేలు డబ్బులు వసూలు చేస్తున్నారు అన్నారు.రైతులకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారు అని ప్రభుత్వాని ప్రశ్నించారు. కేజీ టు పీజీ విద్యను తుంగలో తొక్కారన్నారు.నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు.దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదన్నారు. దశబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు అన్నారు. కెసిఆర్ చేసే దగాకోరు పనులకు 1569 మంది అమరవీరుల ఆత్మ క్షోభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మంఖాల దాసు, ఇబ్రహీంపట్నం యాచారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, మస్కు నరసింహ,మరియు ఇబ్రహీంపట్నం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంఖాల కర్ణాకర్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమల జంగయ్య యాదవ్, పెద్దగారి శ్రీకాంత్, పంది యాదయ్య, చెరుకూరి కిషన్, రావుల మహేందర్, ఎండి సోహెల్,జెనిగే మహేష్, ముత్యాల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపిక్ రన్లో పాల్గొన్న తల్లాడ మేనేజర్ ఇబ్రహీం..




తల్లాడ, జూన్ 22 (ప్రజా పాలన న్యూస్): ఒలింపిక్ డే సందర్భంగా ఒలింపిక్ రన్ కార్యక్రమాన్ని గురువారం ఖమ్మంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లితల్లాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ షేక్ ఇబ్రహీంలి పాల్గొన్నారు ఖమ్మంలో జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ వి పి గౌతం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి లితల్లాడ మేనేజర్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ స్టేడియం నుండి ట్యాంకు బండ్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు అవతరణ ఉత్సవాలు ఈనెల రెండవ తేదీ నుండి 22వ తేదీ వరకు వైభవంగా జరిగాయి. తాండూర్ నియోజకవర్గం లోని తాండూరు మున్సిపల్ కార్యాలయంలో బషీరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం యాలల ప్రజా పరిషత్ కార్యాలయం లలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసి నువ్వు వైభవంగా చెప్పారు విద్యా దినోత్సవం. ఆరోగ్య దినోత్సవం మంచినీటి పండుగ దినోత్సవం ప్రగతి పల్లె ప్రగతి దినోత్సవాలు వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమాలలో జిల్లా నాయకులు కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శంకర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్, హైదరాబాద్ మండల ఎంపీపీ కరుణ, ఎంపీడీవో రమేష్, బాలయ్య సంస్థ చైర్మన్ రాజు గౌడ్, శాఖల అధికారులు ప్రజా పనులు వివిధ కార్యక్రమాలను వైభవంగా జరిపారు. మంచినీటి పండుగ రోజు ఇక్కడి నుంచి పరిగి మండలంలోని మంచినీటి కేంద్రానికి సరఫరా కేంద్రాన్ని తీసుకెళ్లి అవగాహన సభ నిర్వహించారు.

# ఆందోల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి మనసులో మాట



హైదరాబాద్ 22 జూన్ ప్రజాపాలన:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయి పదవ సంవత్సరం లోకి అడుగు పెట్టిన సందర్భంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ నెల 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు అధికారికంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ ఆద్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించారు.అంతే కాకుండా మండల స్థాయి గ్రామ స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఆందోల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు జిల్లా పరిషత్ కార్య నిర్వాహణ అధికారి సిహెచ్.ఎల్లయ్య దశాబ్ది ఉత్సవ ముగింపు వేడుకల సందర్భంగా మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజక వర్గ పరిధిలో ఎంతటి ఉద్యమాన్ని చూశామని ఆనాటి సంఘటన లను గుర్తించి వివరించారు. ప్రతి జిల్లా సమీక్షా సమావేశంలో మరియు తెలంగాణ ఏర్పాటు కొరకు చేసిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ఆందోల్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రజలందరూ ఆదరించారు. అన్ని వర్గాల భాగస్వామ్యం అభినందనీయం అని అన్నారు. దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సహకరించినప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ, ఎస్.సి, ఎస్.టి, బిసి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ, ఐసిడిఎస్, ఐకెపి, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, దేవాదాయ శాఖ మరియు ఇతర శాఖల అధికారులు ఎంతో సహకరించారు.

మిషన్ భగీరథ శాఖ తదితరులు సహకారం మరువలేనిది అన్నారు. ప్రజలకు 'కన్నుల పండువగా జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకలకు అట్టహాసంగా ఆర్భాటంగా కని విని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేయించిన స్థానిక శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ , జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు మరియు అందరు.మండల ప్రత్యేక అధికారులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్ లు,గ్రామ స్థాయి ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఐకెపి సిబ్బందికి ఇతరుల అందరికి హృదయపూర్వక మరియు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో జరగబోయే ఏ కార్యక్రమం అయినా ఇదే స్ఫూర్తితో మీ సహకారం అందిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.

## సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం



బోనకల్ జూన్ 22 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి ప్రజా సమస్యలైన ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డ్స్, పెన్షన్లు, ఉపాధి హామీ కూలీలు పడుతున్న ఇబ్బందులు , తదితర సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు హాజరై ఉపాధి హామీ కూలీలు పడుతున్న ఇబ్బందులను అలాగే ఇతర ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకుంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ పాలడుగు భాస్కర్ రావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు సోమన్న, పార్టీ మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి అప్పారావు, కూచిపూడి మురళి, కిలారు సురేష్, తెల్లాకుల శ్రీనివాస్, గుగులోతు పంతు ,గుగులోతు నరేష్, బంధం శ్రీనివాస్ రావు, జోన్ కన్వీనర్లు, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు ,సమస్యలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

మంచిర్యాల బ్యూరో, జూన్ 22, ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో యు పి ఎస్ సి - సివిల్ సర్వీసెస్ 2024 పరీక్ష కోసం ఈ విద్యా సంవత్సరంలో 100 మంది మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం 33.33 శాతం సీట్లు మహిళా అభ్యర్థులకు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో దివ్యాంగులకు 3 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం రాష్ట్రంలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థుల నుండి ఈ నెల 26 నుండి జూలై 13వ తేదీ వరకు ఆన్ లైన్ లో www.cet.cgg.gov.in/tmries వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జూలై 23వ తేదీన ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బుద్ధిష్ట్, పార్సి) ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు వెబ్ సైట్ www.cet.cgg.gov.in/tmries, ఫోన్ నెంబర్ 040-23236112 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## సర్వసభ్య సమావేశంలో అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే





ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 22 ప్రజాపాలన ప్రతినిధి : మండల ప్రజా పరిషత్ ఇబ్రహీంపట్నం కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అమరుల స్థూపాన్ని కి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. తదుపరి సభ్యులందరి ఆమోదంతో అమరులకు నివాళులర్పిస్తూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించడమైనది. ఈ కార్యక్రమమైన వెనువంటనే మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కృపెష్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంచి రెడ్డి ప్రతాపరెడ్డి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ క్రాంతి కిరణ్ సర్పంచులు ఎంపిటిసి సభ్యులు మండల స్థాయి అధికారులు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చివరిగా వీరమని ఉప్పరి గూడ గ్రామ వాస్తవ్యురాలు కీర్తిశేషులు తిరుమలేశ్ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసి రాష్ట్ర సాధనకు బలి దానం చేశారు. దానికి గుర్తింపు గా వీర మని కి చిరు సత్కారం చేశారు.

## అమరుల త్యాగాల ఫలమే తెలంగాణ స్వరాష్ట్రం: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూన్ 22, ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులు చేసిన త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో గురువారం రోజున తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల అమరవీరుల స్తూపం వద్ద జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి పూల మాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాల ఫలితం గానే నేడు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్నామని అన్నారు. ఈ నెల 2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో అమరవీరులకు ఒక రోజున కేటాయించడం సంతోషంగా ఉందని తెలిపారు. అమరుల త్యాగాలను గౌరవించుకోవడంలో భాగంగా అన్ని విద్యాసంస్థలు, గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలు, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ లలో 2 నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లా నుంచి 9 మంది అమరవీరులను కలిగి ఉండడం గర్వంగా ఉందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రభుత్వం తలపెట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవంతో వేడుకలు ముగించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలందరికీ తెలిసే విధంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ వ్యాదిపై అవగాహన సదస్సు




మంచిర్యాల టౌన్, జూన్ 22, ప్రజాపాలన: సికిల్ సెల్ వ్యాధి పై అవగాహన సదస్సు గురువారం రోజు మంచిర్యాల గవర్నమెంట్ బి ఎస్ సి నర్సింగ్ కాలేజీలో జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ దినాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ లు హాజరై మాట్లాడారు పెళ్లికి ముందు యువతి యువకులు హెచ్.బి.ఏ 2 అనే రక్తా పరీక్ష చేసుకొని తలసేమియా సికిల్ సెల్ వ్యాధిని అరికట్టాలని సూచించారు. మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో తల సేమియా సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్ష కేవలం రూ. 350 తీసుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు విధిగా వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాతిమా జూలియట్ వైస్ ప్రిన్సిపల్ జే.సుజాత తల సేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి**



మేడిపల్లి, జూన్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు కేసీఆర్ దశాబ్ది దగా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హబ్సిగూడ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వందలాది కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలతో నిరసన కార్యక్రమం,దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన రాగిడి లక్ష్మారెడ్డిని అరెస్టు చేసిన ఉస్మానియా పోలీసులు పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని తమ సొంత పార్టీ ప్రచారానికి నిధులు దుర్వినియోగం చేస్తుందని వాపోయారు.ఇప్పటివరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రతిసారి ఎన్నికల ముందు కెసిఆర్ మళ్లీ ఏవో కొత్త పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజలను మభ్యపెట్టి మాయ చేసి పథకాలు అందకుండా చేయడం వారి నైజం అని వారు ఎద్దేవా చేశారు. అనంతరం ఈ మోసపూరిత ప్రభుత్వం చేపడుతున్నటువంటి దగా దశాబ్ది ఉత్సవాలకు ప్రజాధనాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, వాటిపై చర్య తీసుకోవాలని కాప్రా తహసిల్దార్ కు మెమోరండం రాగిడి లక్ష్మారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ, ఉప్పల్ నియోజకవర్గం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శాంబుల శ్రీకాంత్ గౌడ్, టిపిసిసి మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్, హబ్సిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జె నవీన్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, మల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ వంగేటి సంజీవరెడ్డి, హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి రంజిత్ రెడ్డి, సుధాకర్ శెట్టి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, టిపిసిసి మైనార్టీస్ జనరల్ సెక్రటరీ షేక్ ఖాదర్ వలీ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎక్స్ డి సి సి, ఓ బి సి చైర్మన్ బొంగొని ఉమేష్ గౌడ్, దాసరి చూసిన గౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులను దీవించిన కాంగ్రెస్ నాయకులు మట్టా రాగమయి..



తల్లాడ, జూన్ 22 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని (రెడ్డిగూడెం) కొడవటిమెట్ట గ్రామానికి చెందిన కాంపెల్లి లక్ష్మణ్, కరుణ కుమారి దంపతుల కుమార్తెలు రమ్యశ్రీ, రేష్మిత ఓనీల అలంకరణ వేడుక గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మాజీ సర్పంచ్ పైడిపల్లి రవి, నాయకులు దుండేటి వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్, వడ్డే రామారావు, మర్శకట్ల బాబు, యుగేందర్ పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా తెలంగాణ అమరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, జూన్ 22 (ప్రజాపాలన ప్రతినిధి):తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అమరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి,జాయింట్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వరాష్ట్ర సాధనలో ప్రాణాలు బలిదానం చేసిన అమరవీరులను వారి త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర కార్మిక %డ% ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు చామకూర మాల్లారెడ్డి జాయింట్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం, అమరవీరుల స్మారక స్థూపలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అణచివేతకు గురైన తెలంగాణను అమరుల త్యాగఫలంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ,అభివృద్ధిలో దేశానికి దిక్సూచిగా మార్చి సబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించి, అమరుల సంస్మరణ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమీషనర్ వంశీ కృష్ణ, మేడ్చల్ గ్రంధాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి,మేడిపల్లి సీఐ గోవర్ధన గిరి,కార్పొరేటర్లు హరి శంకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సుభాష్ నాయక్, కౌడే పోచయ్య, అనంతరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పట్టణ పెద్దలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో అమరవీరుల పాత్రమరువలేనిది

**కొందుర్గ్ మండల పరిషత్ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్**



కొందుర్గు, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా కొందుర్గ్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ జంగయ్య,జడ్పీటీసీ రాగమ్మ రావడం జరిగింది ఈ సందర్బంగా వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం లో తెలంగాణ అమరవీరుల పాత్ర మరువ లేనిదీ అని అన్నారు వారు చేసిన త్యాగాల ఫలితం వల్లే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని అన్నారు తెలంగాణ అమరవీరులకు రెండు నిముషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలోరామకృష్ణా, ఆకుల మణయ్య,జగ్గమొల్ల గోపాల్,నర్సింహులు, అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు



# రవితేజ 100 కోట్ల డీల్ ?



మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం జెట్ స్పీడ్ తో సినిమాలు చేసుకుంటూ దూసుకుపోతున్నాడు. హిట్ ఫ్లాప్ పక్కన పెట్టి బ్యాక్ టూ బ్యాక్ సినిమాల తో వస్తున్నాడు. ఏడాదికి కనీసమా 3 నుంచి 4 సినిమాలు రిలీజ్ చేయడవే లక్ష్యంగా పని చేస్తూ ఉండటం విశేషం. యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ రవితేజ కి కథ చెప్పి ఇంప్రెస్ చేస్తే ఆ ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కేసే ఛాన్స్ ఉంటుంది. అలా ఇప్పటి వరకు చాలా మంది దర్శకులు రవితేజ తో ఛాన్స్ లు అందుకొని స్టార్స్ గా మారారు. పూరి జగన్నాథ్ నుంచి ప్రస్తుతం బాబీ గోపీచంద్ మలినేని వరకు చాలా మంది దర్శకులని రవితేజ తన సినిమాల తో పరిచయం చేశారు. నిర్మాతలు కూడా రవితేజ తో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ప్రస్తుతం మాస్ మహారాజ్ టైగర్ నాగేశ్వరరావు మూవీ చేస్తున్నాడు. దీని తర్వాత కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఈగల్ చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తోనే ఈ చిత్రం తెరకెక్కుతోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. దీంతో పాటు మరో మూడు ప్రాజెక్ట్ లు రవితేజ తో పీపుల్స్ మీడియా నిర్మాతలు నిర్మించేందుకు ఒప్పందం చేసుకున్నారంట. దీనికోసం ఏకంగా 100 కోట్ల రెమ్యునరేషన్ అతనికి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. రవితేజ ఒక్కో సినిమాకి 25 కోట్ల వరకు చార్జ్ చేస్తున్నాడు. అ లెక్కన నాలుగు ప్రాజెక్ట్స్ కి 100 కోట్లు అందుకోనున్నాడు. ఇక పీపుల్స్ లోనే ఈగల్ తర్వాత నెక్ట్స్ ప్రాజెక్ట్ కలర్ ఫోటో ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో చేయనున్నాడంట. ఇప్పటికే కథ పై డిస్కసన్స్ జరిగిపోయిందని. ఫైనల్ అవుట్ పుట్ సిద్ధం చేసే పనిలో దర్శకుడు ఉన్నట్లు తెలుస్తోంది. ఇవి కాకుండా ప్రసన్న కుమార్ బెజవాడ దర్శకత్వంలో ఒక మూవీ గోపీచంద్ మలినేని తో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో మరో సినిమా రవితేజ లైన్ లో పెట్టాడు. ఇవన్నీ కూడా ఈ రెండేళ్ళ లోనే పూర్తి చేయడానికి ప్లానింగ్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## బాలీవుడ్ ఎంట్రీపై యష్ మాస్ రిప్లై వైరల్.!



ప్రస్తుతం పాన్ ఇండియా వైడ్ కూడా మంచి క్రేజ్ అండ్ మార్కెట్ ఉన్న హీరోస్ లో అయితే కన్నడ రాకింగ్ స్టార్ యష్ కూడా ఒకరు. మరి యష్ హీరోగా నటించిన తన లాస్ట్ గత చిత్రాలు "కేజీయఫ్" తో సెన్సేషనల్ మార్కెట్ ఓపెన్ చేసిన తాను ప్రాజెక్ట్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. అయితే ఈ గ్యాప్ లో యష్ బాలీవుడ్ ఎంట్రీ ఉంటుంది అని పలు ఊహాగానాలు అయితే వచ్చాయి కానీ లేటెస్ట్ గా తాను బాలీవుడ్ ఎంట్రీపై స్పందించడం వైరల్ గా మారింది. అయితే లేటెస్ట్ గా కన్నడ మీడియా చిన్నపాటి మీడియా ఇంటరాక్షన్ లో బాలీవుడ్ ఎంట్రీ ఉంటుందా అని మీడియా వారు అడగ్గా యష్ అయితే దానికి మాస్ రిప్లై ఇవ్వడం వైరల్ గా మారింది. నేనెక్కడికి వెళ్లను అని అందరినీ నేనున్న చోటుకే రప్పిస్తా అని సమాధానం ఇచ్చాడు. దీనితో ఈ క్రేజీ అండ్ మాస్ రిప్లై అయితే ఫ్యాన్స్ లో వైరల్ గా మారగా తాను బాలీవుడ్ లోకి అయితే వెళ్ళను అని కూడా క్లారిటీ ఇచ్చేసారు.

## డేంజర్ జోన్ లో పూజా హెగ్డే కెరీర్..!



మాస్క్ తో వెండితెరకు పరిచయమై తెలుగులో ఒక లైలా కోసం సినిమాతో పరిచయమైన భామ పూజా హెగ్డే ఆ తర్వాత వరుణ్ తేజ్ మొదటి సినిమా ముకుందలో ఛాన్స్ అందుకుంది. తెలుగులో చేసిన రెండు సినిమాలు ఆకట్టుకోలేక పోవడంతో పూజా హెగ్డే మీద ఐరన్ లెగ్ ముద్ర వేశారు. అదే టైం లో బాలీవుడ్ లో హృతిక్ రోషన్ కి జోడీగా చేసిన మొహంజోదారో సినిమా కూడా ఫ్లాప్ అవడంతో అమ్మడి మీద విపరీతమైన నెగిటివిటీ వచ్చేసింది. ఆ టైం లోనే హరీష్ శంకర్ అల్లు అర్జున్ కాంబినేషన్ లో వచ్చిన దువ్వాడ జగన్నాథం సినిమా అవకాశం దక్కింది. ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ అవడంతో పూజా బేబ్ కి లక్ కలిసి వచ్చింది. డీజే నుంచి అవకాశాల విషయంలో వెనక్కి తిరిగి చూసుకోని పూజా హెగ్డే వరుస స్టార్ సినిమాలు చేస్తూ వచ్చింది. సినిమాల్లో తన గ్లామర్ షోతో మెప్పిస్తూ వస్తున్న అమ్మడికి మళ్లీ టాలీవుడ్ లో డేంజర్ బెల్స్ మోగుతున్నట్టు తెలుస్తుంది. టాలీవుడ్ లో పూజా బేబీ కెరీర్ దాదాపు ముగిసినట్టే అనిపిస్తుంది. చేతిలో మహేష్ గుంటూరు కారం సినిమా మాత్రమే ఉంది. ఆ సినిమా నుంచి కూడా అమ్మడు ఎగ్జిట్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. గుంటూరు కారంలో పూజా హెగ్డే కొనసాగుతుందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది. మహేష్ సినిమా తర్వాత కూడా అమ్మడికి మరో స్టార్ ఛాన్స్ ఏది రాలేదు. అంతేకాదు అవకాశాల కోసం రెమ్యునరేషన్ తగ్గిస్తానని చెప్పినా కూడా పూజా ని ఎవరు పట్టించుకోవట్లేదని తెలుస్తుంది. రీసెంట్ గా ఒక స్టార్ హీరో సినిమా ఆఫర్ చేతిదాకా వచ్చి చేజారినట్టు టాక్. అది అలా జరగడం వెనుక రీజన్ ఏంటో తెలియదు కానీ ప్రస్తుతం టాలీవుడ్ లో పూజా హెగ్డేకి బ్యాడ్ టైం నడుస్తుందని చెప్పొచ్చు. పోనీ బాలీవుడ్ లో ఏమైనా కెరీర్ ఆశాజనకంగా ఉందా అంటే అక్కడ ఇంకా సక్సెస్ కోసం ఫైట్ కొనసాగిస్తూనే ఉంది పూజా హెగ్డే. లాస్ట్ ఇయర్ వరకు సూపర్ ఫాం లో ఉన్న బుట్ట బొమ్మ కెరీర్ సడెన్ గా ఇలా డైలమాలో పడటం అందరిని షాక్ అయ్యేలా చేస్తుంది. అందుకే ఇప్పుడు ఎలాంటి సినిమా అయినా చేస్తానని అంటుంది. ఫిమేల్ సెంట్రిక్ సినిమాలకు కూడా తాను రెడీ అంటుంది పూజా హెగ్డే. మహేష్ గుంటూరు కారం తర్వాత అయినా అమ్మడికి వరుస ఛాన్స్ లు వస్తాయా లేదా అన్నది చూడాలి.

## తన తోటి హీరోస్ పై పవన్ కామెంట్స్ వైరల్.!



ప్రస్తుతం టాలీవుడ్ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సహా తన పొలిటికల్ పనుల్లో కూడా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. మరి ఈ మధ్యనే తన జనసేన పార్టీ వారాహి యాత్ర ని తాను స్టార్ట్ చేశారు. అయితే ఈ యాత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా మన టాలీవుడ్ ఇతర స్టార్ హీరోస్ కోసం మాట్లాడుతూ వస్తుండడం ఒకింత ఆసక్తిగా మారింది. ఇక నిన్న కూడా మహేష్, ప్రభాస్, ఎన్టీఆర్, అల్లు అర్జున్ సహా రామ్ చరణ్ లపై కూడా చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. వీరంతా నా కన్నా స్టార్స్, ఇతర రాష్ట్రాల్లో కూడా మంచి గుర్తింపు ఉన్న హీరోలు ఇది ఒప్పుకోవడానికి నాకెలాంటి ఇబ్బంది లేదని అయితే సినిమా పరంగా వీరందరూ నాకు ఇష్టమే అయితే రాజకీయాల్లో రైతు సమస్యలు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే వారి అభిమానులు నాకు అండగా ఉండాలి అని పవన్ కోరారు. దీనితో ఇప్పుడు పవన్ ఈ కామెంట్స్ వైరల్ గా మారగా ఆల్రెడీ సోషల్ మీడియాలో అందరి హీరోల అభిమానుల ఫ్యాన్స్ కూడఈ కామెంట్స్ పై స్పందిస్తూ పవన్ కి తోడుంటాం అని మాటిస్తున్నారు.

## బోయపాటి.. మరో బిగ్ హీరో?



టాలీవుడ్ లో మాస్ యాక్షన్ డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న వ్యక్తి బోయపాటి శ్రీను. బాలయ్య కెరియర్ లో బ్లాక్ బస్టర్స్ గా నిలిచిన సింహ లెజెండ్ అఖండ సినిమాలని సృష్టించాడు. అలాగే బన్నీకి సరైనోడు లాంటి పవర్ ఫుల్ యాక్షన్ హిట్ ఇచ్చాడు. ప్రస్తుతం రామ్ పోతినేని హీరోగా పాన్ ఇండియా సినిమాని బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా నడుస్తోంది. దసరాకి రిలీజ్ చేయాలనే లక్ష్యంగా సినిమాని సిద్ధం చేస్తున్నారు. ఈ మూవీలో రామ్ కి జోడీగా శ్రీలీల నటిస్తోంది. రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో ఈ మూవీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. దీని తర్వాత నందమూరి బాలకృష్ణతోనే బోయపాటి నెక్ట్స్ ప్రాజెక్ట్ చేయనున్నారు. అఖండకి సీక్వెల్ గా ఈ మూవీ వచ్చే ఛాన్స్ ఉందని టాక్ నడుస్తోంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ కథతో పూర్తిగా కొత్త మూవీ చేస్తాడనే మాట కూడా వినిపిస్తోంది. ఈ రెండింటిలో ఏది అనేది రామ్ మూవీ రిలీజ్ తర్వాత తెలిసే ఛాన్స్ ఉంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బోయపాటిపై మరో ఇంటరెస్టింగ్ న్యూస్ తెరపైకి వచ్చింది. తమిళ్ స్టార్ హీరో సూర్యతో బోయపాటి శ్రీను పాన్ ఇండియా లెవల్ భారీ యాక్షన్ బ్యాక్ డ్రాప్ మూవీని చేయాలని అనుకుంటున్నారంట. దీనికోసం అదిరిపోయే కథ కూడా సిద్ధం చేసి సూర్యకి వినిపించడం జరిగిందనే ప్రచారం నడుస్తోంది. బాలయ్య సినిమా కంప్లీట్ అయ్యాక సూర్యతోనే సినిమా చేయాలని బోయపాటి ప్లాన్ చేసుకుంటున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. అయితే ఇది ఎంత వరకు వాస్తవం అనేది క్లారిటీ లేదు. ప్రస్తుతం సూర్య కోలీవుడ్ లో శివ దర్శకత్వంలో కంగువ పేరుతో పీరియాడిక్ జోనర్ లో వార్ బ్యాక్ డ్రాప్ మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ చిత్రం రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇందులో దిశా పటాని హీరోయిన్ గా నటిస్తోంది. దీని తర్వాత బోయపాటి సినిమా ఏమైనా చేసే అవకాశాలు ఉన్నాయేమో చూడాలి.

## "సలార్" టీజర్ డేట్ పై స్ట్రాంగ్ బజ్.!




ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ చిత్రాల్లో సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తో చేస్తున్న బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" కూడా ఒకటి. మరి శృతి హాసన్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా పై హైప్ ఏ లెవెల్లో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆదిపురుష్ ని మించే ఎప్పుడు నుంచో ఈ పర్టిక్యులర్ ప్రాజెక్ట్ కోసం పాన్ ఇండియా ఆడియెన్స్ ఓ రేంజ్ లో అయితే ఆసక్తిగా ఎదురు చూస్తూ వచ్చారు. ఇక ఇదిలా ఉండగా ఈ భారీ సినిమా టీజర్ కు కూడా అంతే లెవెల్ హైప్ ఉండగా ఈ మాసివ్ టీజర్ కట్ పై ఇప్పుడిప్పుడే పాజిటివ్ వైబ్స్ మొదలయ్యాయి. ఇక ఈ జూలై లో అయితే ఈ టీజర్ ఉంటుంది అని ఆల్ మోస్ట్ సమాచారం ఫిక్స్ కాగా ఇప్పుడు అయితే డేట్ కూడా వినిపిస్తుంది. ఈ అవైటెడ్ క్రేజీ టీజర్ ని అయితే ఈ జూలై 7న లాక్ చేసినట్టుగా ఇపుడు తెలుస్తుంది. మరి దీనిపై అఫీషియల్ క్లారిటీ అయితే ఇంకా రావాల్సి ఉంది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989